# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | మంగళవారం 11-1-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 132 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఇండో-చైనా ఉన్నత స్థాయి మిలటరీ చర్చలు 12న

న్యూఢిల్లీ, జనవరి 10:: సరిహద్దు సమస్యలపై భారత్-చైనా మధ్య నిర్మాణాత్మక చర్చలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా రెండు దేశాల మధ్య 14వ విడత సీనియర్ హైయెస్ట్ మిటటరీ కమేండర్ స్థాయి (ఎస్‌హెచ్‌ఎంసీఎల్) చర్చలు ఈనెల 12న జరుగనున్నాయి. చైనా వైపు ఉన్న ఛుషుల్-మోల్డోలో ఈ చర్చలు జరుగుతాయి. వివాదం ఎటూ తేలని ప్రాంతాల విషయంలో ఒక పరిష్కారం దిశగా నిర్మాణాత్మక చర్చలకు తాము ఎదురుచూస్తున్నట్టు భారత ఆర్మీ తెలిపింది.

కాగా, సరిహద్దు ప్రాంతమైన ప్యాంగాంగ్ సమీపంలో చైనా ఒక బ్రిడ్జి నిర్మిస్తున్న విషయంపై గత గురువారంనాడు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందం బాగ్చి స్పందిస్తూ, పరిస్థితిని నిశితంగా గమినిస్తున్నామని చెప్పారు. 60 ఏళ్ల క్రితం చైనా ఆక్రమించుకున్న సరిహద్దు ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం జరుగుతోందన్నారు. అయితే, భారత భద్రతా ప్రయోజనాల రక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# టీఆర్ఎస్ అంటే తెలంగాణ రైతు సర్కార్



హైదరాబాద్, జనవరి 10:తెలంగాణ రాష్ట్రం వ్యవసాయంలో దేశంలో మొదటిస్థానంలో ఉందని మంత్రి కేసీఆర్ అన్నారు. టీఆర్ఎస్ అంటే తెలంగాణ రైతు సర్కార్ అని పేర్కొన్నారు. రైతుబంధు ఉత్సవాలపై కేటీఆర్ మాట్లాడారు. సంక్రాంతి వరకు రైతుబంధు సంబరాలు జరుగుతాయని తెలిపారు. రైతుబంధు ద్వారా కేసీఆర్ రూ. 50 వేల కోట్లు రైతులను ఆదుకుంది తెలిపారు. ప్రతిపక్షాల వాళ్లు కూడా రైతుబంధు తీసుకుంటున్నారని చెప్పారు.

ఉమ్మడి రాష్ట్రంలో రైతుకు ప్రభుత్వ మద్దతు లేదని కేటీఆర్ పేర్కొన్నారు. సమైక్య పాలనలో కరెంట్ కష్టాలు, విత్తనాలు, ఎరువులు కొనబోతే లాఠీఛార్జీలు ఉండేవన్నారు. నాడు వడ్డీ వ్యాపారులు రైతుల్ని పీక్కు తిన్నారని గుర్తు చేశారు. గతంలో పాలమూరుతో పాటు ఇతర జిల్లాల రైతులు పట్నాలకు పోయి కూలీ చేసుకునే పరిస్థితి నుంచి మళ్లీ సొంత ఊళ్లకు తిరిగి వస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో ఎక్కడికి వెళ్లినా.. పచ్చని పొలాలు, పంట భూములు, మత్తడి పారే చెరువులు కనిపిస్తాయని మంత్రి కేటీఆర్ అన్నారు. దీనికి కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆరేనని కొనియాడారు. తెలంగాణలో ఎకరం రూ. 10-15 లక్షలకు తక్కువగా భూమి ధరలు లేవని చెప్పారు. తెలంగాణలో అతి తక్కువ రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయన్న కేసీఆర్.. గణనీయంగా ఆత్మహత్యలను తగ్గించామన్నారు. తెలంగాణ రైతులు పండించిన పంటను కేంద్రం కూడా కొనలేని స్థితికి వచ్చిందని మంత్రి కేటీఆర్ చెప్పారు.

## టీజీ యుజి సెట్ ఎంట్రన్స్ గడువు 19వ తేదీకి పొడిగింపు

హైదరాబాద్, జనవరి 10: తెలంగాణ గురుకుల అండర్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్,2022 (టీజీ యుజి సెంట్ ఎంట్రన్స్ టెస్ట్)కు దరఖాస్తు గడువును ఈనెల 19వ తేదీ వరకూ పొడిగించినట్టు తెలంగాణ స్టేట్ వెల్ఫేర్ అండఖ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్ స్టిట్యూషనల్ సొసైటీ (టీఎస్ డబ్ల్యూఆర్‌ఈఐఎస్) కార్యదర్శి రోనాల్డ్ రాస్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ కోర్సులు బీఎస్సీ, బిఎ, బి.కాం, బిబిఏలో ప్రవేశం కోసం ఈ ఎంటన్స్ టెస్ట్ నిర్వహిస్తారు.

2022,2023 విద్యా సంవత్సరానికి తెలంగాణ సోషల్ అండ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ వుమెన్ అండ్ మెన్ కాలజీల్లో ప్రవేశాలకు ఈ టెస్ట్ నిర్వహిస్తారు. కాగా ఆన్ లైన్ దరఖాస్తు చేసుకునేందుకు జనవరి 10వ తేదీతో గడువు ముగియనుంది. కానీ విద్యార్థుల సౌకర్యం కోస గడువు తేదీని ఈ నెల 19వ తేదీ వరకూ పెంచినట్టు ఆయన తెలిపారు. ఆయా కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా తమ దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

# వచ్చే బడ్జెట్‌లో దళిత బంధు పథకానికి రూ.20వేల కోట్లు : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



హైదరాబాద్, జనవరి 10:దళిత బంధు పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చెయ్యడానికి వచ్చే వార్షిక బడ్జెట్ లో రూ.20 వేల కోట్ల నిధులు కేటాయించనున్నట్లు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, న్యాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఈరోజు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల సమావేశానికి మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దళిత అణగారిన కుటుంబాలకు ఆర్థిక స్వాలంబన అందించి అభివృద్ధి పరిచే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే ఎక్కడాలేని విధంగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రతి నియోజకవర్గం నుండి సంక్రాతి పండగ తర్వాత 100 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ఏప్రిల్ 1 నాటికి గ్రౌండింగ్ చేయాలని సూచించారు. జిల్లా మొత్తం జనాభా లో 15శాతం దళితుల న్నారని, మార్కెట్లో డిమాండ్ ఉన్న వ్యాపా రాలు డైరీఫామ్, పౌల్ట్రీ పరిశ్రమలు, వ్యవసా య పనిముట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ మొదలైన పథకాలను నిర్ధారించాలన్నారు. నిర్మల్ జిల్లాలోని ఏయే నియోజకవర్గాల్లో ఎటువంటి వ్యాపారాలు చేస్తే లాభసాటిగా ఉంటుందో ఆయా నియోజకవర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులు దళిత నాయకులు, ఉద్యోగసంఘాల నాయకులను అడిగి తెలుసుకోవాలన్నారు. భవిష్యత్తులో గిరిజనులకు, వెనుకబడిన తరగతుల వారికి కూడా దళిత బంధు లాంటి పథకాన్ని అమలు చేసే యోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి అన్నారు.

జిల్లాలో పెండింగ్ లో ఉన్న చెక్ డ్యామ్ లు వెంటనే పూర్తి చేయాలని, చెడిపోయిన రోడ్ల మరమ్మతులను చేపట్టాలని, అర్లీ బ్రిడ్జి మరమ్మత్తులు చేయాలని, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అంబేద్కర్ భవనం నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ముథోల్ శాసనసభ్యులు విట్టల్ రెడ్డి మాట్లాడుతూ తమ నియోజ ఓకవర్గంలో అందరితో చర్చించి లబ్ధిదారుల ఎంపిక చేస్తామన్నారు. ఏ పథకమైనా అందరికీ చేరాలంటే కొంత సమయం పడుతుందన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ ముషార్రఫ్ ఫారూఖీ మాట్లాడుతూ? దళిత బంధు పథకంలో ఒక లబ్ధిదారుడు నాలుగు వ్యాపారాలు చేయవచ్చని, ఒకే వ్యాపారాన్ని కొంత మంది కలిసి కూడా చేసే విధంగా వెసులుబాటు ఉందన్నారు. ఏ ఒక్క శాఖ కు పరివితం కాకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల ప్రమేయం ఉండాలని, లబ్ధిదారుల ఎంపికలో ఆయా శాఖల అధికారులు బాధ్యత వహించాలన్నారు. ఈ పథకం పూర్తిస్థాయిలో వినియోగించుకునే లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కోవిడ్ వ్యాక్సిన్ బూస్టర్ డోసు ముందుగా ఫ్రంట్ లైన్ వారియర్స్ అయిన రెవెన్యూ, ఆరోగ్య, పోలీస్, పంచాయితీ శాఖల సిబ్బంది, సీనియర్ సిటిజెన్స్ కు నేటి నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రిలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కొరిపెల్లి విజయ లక్ష్మి రాంకిషన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు హేమంత్ బోర్ఖడే, పి.రాంబాబు, డీఎఫ్ఓ వికాస్ మీనా, మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకట్ రామ్ రెడ్డి, భైంసా మున్సిపల్ చైర్మన్ జావీద్ అహ్మద్, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజేందర్, గ్రంథాలయం చైర్మన్ రాజేందర్, నిర్మల్ జడ్పీటీసీ ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి, అన్ని మండలాల జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, దళిత సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు ద్వారా రూ.50వేల కోట్ల సాయం అందించాం: ఎర్రబెల్లి

హైదరాబాద్, జనవరి 10: రాష్ట్రంలో 2018 సంవత్సరంలో రైతుబంధు కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి ఈ రోజు (సోమవారం) వరకు 64 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 50 వేల కోట్ల రూపాయలను రైతు బంధు సహాయాన్ని జమ చేసినట్లు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. అందులో భాగంగా 5 వేల 849 కోట్ల రూపాయలను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రైతుల ఖాతాల్లో రైతు బంధు సహాయాన్ని జమ చేశామని ఆయన తెలిపారు. జనగామ జిల్లాలో 1481 కోట్ల 73 లక్షల రూపాయలు, వరంగల్ జిల్లాలో 940 కోట్ల 51 లక్షల రూపాయలు, హన్మకొండ జిల్లాలో 916 కోట్ల 79 లక్షల రూపాయలు, జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో 756 కోట్ల రూపాయలు, మహబూబాబాద్ జిల్లాలో 1273 కోట్ల రూపాయలు, ములుగు జిల్లాలో 481 కోట్ల 96 లక్షల రూపాయలు రైతుబంధు పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందించామని మంత్రి తెలిపారు.

బంగారు తెలంగాణ సాధన దిశగా సీఎం కేసీఆర్ మానసపుత్రిక రైతుబంధు ద్వారా అన్నదాతలకు అందిన పంట పెట్టుబడి సాయం సోమవారం నాటికి 50 వేల కోట్ల రూపాయలకు చేరిన సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. డెబ్బై ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ఏనాడు, ఎవ్వరు చరిత్రలో ఎప్పుడు అందించని విధంగా రైతుల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించి గొప్ప కార్యక్రమమైన రైతు బంధు పథకాన్ని అమలు చేస్తున్నారని మంత్రి అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా రైతుబంధు సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నారని,రైతుబంధు ముగ్గులు వేసి మహిళలు ఆశీర్వాదం ఇచ్చారని, అయన తెలిపారు. వేల సంఖ్యలో రైతులు తమ ఎండ్లబండ్లు ప్రదర్శనలు చేసి ఉరూరా పండుగ వాతావరణం తీసుకొచ్చారన్నారు. పొలాల్లో కేసీఆర్ రైతుబంధు పేరుతో తమ అభిమానాన్ని చాటుకున్నారని అయన అన్నారు. కోవిడ్ నిబంధనలను పాటిస్తూ సంక్రాంతి వరకు రైతు బంధు సంబరాలు నిర్వహించాలని అయన పిలుపిచ్చారు.

## మంత్రి సబితారెడ్డి ఇంటి వద్ద ఆందోళన

హైదరాబాద్, జనవరి 10: రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 317పై నిరసనలు జరుగుతున్నాయి. ఈజీవోను ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అయితే ప్రభుత్వ ఉద్యోగుల వ్యతిరేక జీవో అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని నిర్ణయించారు. తాజాగా విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఇంటి వద్ద ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి.

బదిలీలకు నిరసనగా జూనియర్ లెక్చరర్లు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇంటి ముందు ఆందోళనకు దిగారు. బదిలీల్లో న్యాయం చేయాలని మంత్రి సబితా ఇంటి ముందు జూనియర్ లెక్టరర్లు బైఠాయించారు. బదిలీల్లో అవకతవకలు జరిగాయని, ఈ అవకతవకలకు పాల్పడిన అధికారులను సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. దీంతో అక్కడ ఉద్రక్త వాతారణం నెలకొంది.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జనవరి 10: తెలంగాణ మంత్రి కేటీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. పంజాబ్ క్రీడాకారిణి మాలికా హండాకు కేటీఆర్ సాయం చేస్తానని ట్విట్టర్‌లో తెలిపారు. చెప్పినట్లే మాట నిలుపుకున్నారు. తన కార్యాలయంలో క్రీడాకారిణి మాలికాతో భేటీ అయిన అనంతరం ఆమెకు సాయం చేశారు. ఈ సందర్భంగా మాలికా సాధించిన మెడల్స్‌ను మంత్రికి చూపించారు. ఆమెకు మంత్రి కేటీఆర్ రూ. 15 లక్షలు ఆర్థిక సాయం అందించారు. దాంతో పాటు ఆమె భవిష్యత్ కోసం ల్యాప్‌టాప్ కూడా అందించారు. ట్యాలెంట్ ఉన్న ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కేటీఆర్ తెలియజేశారు.

## రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు కరోనా..

న్యూఢిల్లీ, జనవరి 10:రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కు కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయ్యింది. "స్వల్ప లక్షణాలు కనిపించడంతో ఈరోజు మధ్యాహ్నం కొవిడ్ పాజిటివ్ పరీక్ష చేయించుకున్నా.. పాజిటివ్ అని తేలింది. దీంతో హోం క్వారంటైన్ లో ఉన్నా" అని ఆయన ట్వీట్ చేశారు. కాగా, ఓ సీనియర్ బీజేపీ నాయకుడు ట్వీట్ చేస్తూ.. అతనికి "స్వల్ప లక్షణాలు" ఉన్నాయని చెప్పారు.

కాగా, ఇటీవల తనకు కాంటాక్ట్ అయినవారు, సన్నిహితంగా మెలిగిన వారంతా కరోనా పరీక్షలు చేయించుకోవాలని, సురక్షితంగా ఉండాలని రాజ్ నాథ్ సింగ్ కోరారు.

## దేశానికే ఆదర్శంగా రైతుబంధు నిలిచింది: పోచారం



హైదరాబాద్, జనవరి 10: దేశానికే ఆదర్శంగా నిలిచిన గొప్ప పథకం రైతుబందు కార్యక్రమం అని శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఎన్టీఆర్ స్టేడియంలో పశుసంవర్ధక, మత్స్య శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుబంధు సంబురాలలో శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. వివిధ రంగులతో రూపొందించిన రైతు బాంధవుడు ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు చిత్రమాలిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రదర్శించిన గంగిరెద్దుల ఆటలు, పెద్ద ఎత్తున ముగ్గులు, గొబ్బెమ్మల ఏర్పాటు, చెరుకు గడల ప్రదర్శన సంక్రాంతి పండుగను సందడిని తలపించింది.

ఈసందర్భంగా శాసనసభాపతి శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అందరికి అన్నం పెట్టె రైతన్నకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహాయం రైతుబంధు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మదిలో నుండి వచ్చిన పథకమే రైతు బంధు అన్నారు. పార్టీలకు, కుల మతాలకు అతీతంగా 63 లక్షల మంది రైతులకు రైతుబంధును తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నది. సీజన్ రాగనే రైతుబంధు డబ్బులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో పడుతున్నాయిని చెప్పారు. కొంతమంది ఉచిత ఎరువులు అంటూ మాట్లాడడం హాస్యాస్పదం.

రైతుబందు ద్వారా ఎకరాకు ఏడాదికి పదివేల రూపాయలను అందిస్తున్నది రైతులు ఎరువులు, విత్తనాల కొనుగోలు చేయడానికే అన్నారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ రైతుకు ఓనాడు అప్పు పుట్టేది కాదు. పెట్టుబడి కోసం తిరిగే పరిస్థితి అన్నారు. కుల, మతాలకు అతీతంగా కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఇప్పటి వరకు 50 వేల కోట్లు సాయం చేశారని తెలిపారు. దేశంలో ఇలా సాయం చేసిన తొలి సీఎం కేసీఆర్ గారు మాత్రమేనని చెప్పారు. ఇప్పటి వరకు ప్రభుత్వాలు రైతులపై పన్నులు వేశాయి. కాని రైతుకే పన్ను కట్టింది మాత్రం సీఎం కేసీఆర్ అన్నారు. బీజేపీది స్థానికులకు ఉద్యోగాలు దొరకవద్దు అన్న కుటిల నీతి అని విమర్శించారు. బీజేపీ మాటలు కేవలం గోబెల్స్ ప్రచారం అన్నారు. ఇవి కూడా చదవండిఎఎజీణవ అజీజూబితినీని ఇండో-చైనా ఉన్నత స్థాయి మిలటరీ చర్చలు 12నరైతుబంధు సంబురాలలో రాష్ట్ర హోంమంత్రి మహమూద్ ఆలీ, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ వినోద్ కుమార్, రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు ఎంఎస్ ప్రభాకర్, శాసనసభ్యులు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, దానం నాగేందర్, మాగంటి గోపినాద్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### చరిత్రలో నేటినిజం



కం॥ ఉబికుబికి వచ్చు భారత
శుభలతకును, ధీరన్నమునకు సాక్షిగ నిలువన్
"మొబషేర్ జావేదక్బరు"
ప్రబలుండని పేరుగాంచెను భారతచరితన్!!

(జనవరి 11 ఎం.జె. అక్బర్ పుట్టిన రోజు...)

-రాధశ్రీ

సెల్: 9494481210



## ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన రైతుబంధు సంబురాలు

హైదరాబాద్, జనవరి 10: నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో సోమవారం పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో రైతుబంధు సంబురాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రైతుబంధు కార్యక్రమం క్రింద పంట పెట్టుబడి కోసం రైతులకు 50 వేల కోట్ల రూపాయల సాయం అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని మంత్రి తలసాని అన్నారు. మంత్రి తలసాని ఆధ్వర్యంలో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఎన్టీఆర్ స్టేడియంలో రైతుబంధు వేడుకలు నిర్వహిస్తున్నారు.

ఈవేడుకలకు తెలంగాణ శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మంత్రులు మహమూద్ అలీ, తన్నీరు హరీష్ రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ఎంఎల్సీ ప్రభాకర్, ఎంఎల్ఏలు ముఠా గోపాల్, దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, గోపినాథ్, టీఎస్ ఎంఐడిసి చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత తదితరులు సంబురాలకు హాజరయ్యారు. సంక్రాంతి పండుగ ను తలపించేలా గంగిరెద్దుల ఆటలు, రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మల ఏర్పాటు కళాకారుల డప్పుచప్పుళ్ళు, నృత్యాలతో ఎన్టీఆర్ స్టేడియం సందడిగా మారింది.

## బూస్టర్ డోస్‌తో ప్రయోజనాలున్నాయి... అనుమానాలొద్దు: మంత్రి

హైదరాబాద్: బూస్టర్ డోస్‌తో ప్రయోజనాలున్నాయని.. అనుమానాలొద్దని మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం రాష్ట్రంలో బూస్టర్ డోస్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ బూస్టర్ డోస్ వేసుకోవాలని సూచించారు. అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లో కూడా బూస్టర్ డోస్ వేసుకుంటున్నారని తెలిపారు. హెల్త్ కేర్, ఫ్రంట్‌లైన్ వర్కర్లు, 60ఏళ్లు పైబడిన వారు డోస్ వేసుకోవాలని అన్నారు. ప్రజాప్రతినిధులంతా ఇందులో భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. టీకా పంపిణీలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రాష్ట్రంలో వ్యాక్సినేషన్ వేగంగా పూర్తి చేసేందుకు యత్నిస్తున్నామని అన్నారు. యునానీ ఆస్పత్రిలో సమస్యలపై చర్చించామని... ఆస్పత్రిలో ఖాళీల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ ఇస్తామని వెల్లడించారు. ప్రభుత్వం అందరికీ ఉచితంగా టీకాలు అందిస్తోందని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.




# జై జవాన్ జై కిసాన్ నినాదమిచ్చిన లాల్ బహదూర్ శాస్త్రి

## (11 జనవరి 'లాల్ బహుజూర్ శాస్త్రి వర్ధంతి' సందర్భంగా)

భారత దేశ రెండవ ప్రధాని, నిష్కళంక రాజనీతిజ్ఞుడు, శ్వేత విప్లవ (పాల ఉత్పత్తుల పెరుగుదల) ఆద్యుడు, తొలి రైల్వే శాఖ మంత్రి, హరిత విప్లవానికి ఊతం ఇచ్చిన మహానేత '5-అడుగుల బుల్లెట్' లాల్ బహదూర్ శాస్త్రి 02 అక్టోబర్ 1904న వారణాసి సమీపాన మెఘల్‌సరాయ్‌లో రాందులారీ దేవి- శారద ప్రసాద్ శ్రీవాస్తవ దంపతులకు జన్మించారు. హరీష్ చంద్ర పాఠశాల, సెంట్రల్ రైల్వే కళాశాలలో విద్యనభ్యసించిన తరువాత సహాయ నిరాకరణ ఉద్యమంలో చేరి 1921లో జైలు పాలైయ్యారు. కాశీ విద్యాపీఠ్‌లో డిగ్రీ పూర్తి చేసి 'శాస్త్రి' బిరుదు పొందారు. తన ఆరు నెలల వయస్సులోనే ఏప్రిల్ 1906లో తండ్రి శ్రీవాస్తవ మరణించడంతో రాంనగర్ నుంచి తాత హజారీ లాల్‌జీ వద్దకు మొఘుల్ సరాయ్‌కి మకాం మార్చి పేదరికాన్ని జయిస్తూ ఎదిగారు. స్వామి వివేకానంద, గాంధీ, అన్నీ బిసెంట్ జీవితాలతో ప్రేరణను పొంది జాతీయ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. లాలా లజపతిరాయ్ స్థాపించిన 'లోక్ సేవా మండల్'కు అధ్యక్షుడిగా, భారత జాతీయ కాంగ్రెస్‌లో పలు పదవులు చేపట్టారు. 1928లో లలిత శాస్త్రిని వివాహమాడి 6 పిల్లల్ని కన్నారు.

1930లో దండి మార్చ్, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి పలు పరాయి పాలన వ్యతిరేక ఉద్యమాల్లో పాల్గొని ప్రముఖుల దృష్టిని ఆకర్షించారు. దేశ స్వాతంత్ర్యానంతరం పార్లమెంటరీ సెక్రటరీగా యూపీలో సేవలందించడంతో యూపీలో గోవింద్ వల్లబ్ పంత్ మంత్రివర్గంలో రవాణ/హోం మంత్రిగా పదవులు దక్కించుకున్నారు. కఠోర శ్రమ, అకుంఠిత దీక్ష, పాలనాదక్షతలను ప్రదర్శించి 1951లో ఢిల్లీకి మకాం మార్చారు. 1952-56 మధ్య కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా, 1961-63 మధ్య హోంశాఖ మంత్రిగా, 1964లో విదేశాంగ శాఖ మంత్రిగా అమూల్య సేవలందించారు. రైల్వే మంత్రిగా రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసిన మహోఘనుడు మన 5-అడుగు బుల్లెట్ లాల్ బహదూర్ శాస్త్రి.

జవహర్ లాల్ నెహ్రూ మరణం (27 మే 1964) తరువాత 09 జూన్ 1964 నుంచి 11 జనవరి 66 వరకు దేశ 2వ ప్రధాన మంత్రిగా అత్యున్నత సేవలను అందించారు. తన మంత్రివర్గంలో ఇందిరాగాంధీ, కృష్ణమాచారి, యశ్వంత్‌రావ్ చౌహాన్, స్వరన్ సింగ్, గిల్జారీ లాల్ నంద లాంటి మహామహులు మంత్రులుగా పని చేశారు. జాతీయ భాషగా హిందీని గుర్తించడంతో దక్షిణ భారతంలో పెద్ద ఎత్తున నిరసన జ్వాలలు ఎదుర్కొన్నారు. నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డును 1965లో స్థాపించడంతో శ్వేత విప్లవం ఊపందుకోవడం జరిగింది. హరిత విప్లవంలో భాగంగా 'ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, యఫ్‌సిఐ'ని 1964లో స్థాపించారు. నెహ్రూ నమ్మిన సిద్ధాంతాలను పాటిస్తూ అలీన విదేశాంగ విధానం, శ్రీలంక తమిళుల సిరిమా-శాస్త్రి ఒప్పందం లాంటి పలు పాలసీలను సమర్థవంతంగా నిర్వహించారు. 'జై జవాన్ జై కిసాన్' నినాదంతో 1965 ఇండో-పాక్ యుద్ధానికి నాయకత్వం వహించారు. యుద్ధానంతరం 10 జనవరి 1966న తాష్కంట్ ఒప్పందం అనంతరం 11 జనవరి 1966న అక్కడే అనుమానాస్పద స్థితిలో మరణించి న్యూఢిల్లీ 'విజయ ఘాట్'లో శాశ్విత నిద్రలోకి ఒరిగి పోయారు. 1966లో కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం 'భారత రత్న'ను మరణానంతరం ప్రకటించారు. లౌకికవాద భావనలను ఒంటపట్టించుకున్న లాల్ బహదూర్ శాస్త్రి విలువలు కలిగిన రాజకీయాలకు పట్టం కడుతూనే మత విశ్వాసాలకు, రాజకీయాలకు స్పష్టమైన గీతలు గీచే వారు. నిరాడంబరుడు, సహనశీలి, నిస్వార్థ సేవాతత్పరుడు, వినయశీలి, దేశ దశ దిశలను మార్చడానికి అవిరళ కృషి చేసిన లాల్ బహదూర్ శాస్త్రి 'పొట్టి వాడైనప్పటికీ గట్టి వాడు'గా భారత చరిత్రలో, భారతీయుల మదిలో సుస్థిర స్థానం దక్కించుకున్నారు. 'కఠోర శ్రమ దైవ ప్రార్థనతో సమానం' అని నమ్మిన లాల్ బహదూర్ శాస్త్రి మూడు దశాబ్దాల దేశ సేవ ప్రతి భారతీయుడి గుండెల నిండా దేశ భక్తిని నింపావని కోరుకుందాం. 'జై జవాన్ - జై కిసాన్ - జై విజ్ఞాన్' అంటూ నినదిద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# కోవిడ్ కేర్ సెంటర్లను సిద్ధం చేయండి: కరోనాపై సీఎం జగన్ కీలక ఆదేశాలు



అమరావతి, జనవరి 10:ఆంధ్రప్రదేశ్ లో కోవిడ్ నివారణా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. భౌతిక దూరం పాటించేలా, మాస్కులు కచ్చితంగా ధరించేలా చూడాలన్నారు. మాస్కులు ధరించకపోతే జరిమానాను కొనసాగించాలని ఆదేశించారు. దుకాణాల్లో, వ్యాపార సముదాయాల్లో కోవిడ్ ఆంక్షలు పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బస్సు ప్రయాణికులు కూడా మాస్క్ ధరించేలా చూడాలన్న సీఎం.. బహిరంగ ప్రదేశాల్లో 200 మంది, ఇన్‌డోర్స్‌లో 100 మంది మించకుండా చూడాలని ఆదేశించారు. సినిమా థియేటర్లలో సీటు మార్చి సీటుకు అనుమతించాలని, మాస్క్ తప్పనిసరి చేయాలని తెలిపారు. రాత్రి 11 గంటలనుంచి ఉదయం 5 గంటలవరకూ కర్ఫ్యూ ఉంచాలని ఆదేశించారు. దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో కూడా భౌతిక దూరం పాటించేలా, మాస్క్ ధరించేలా చూడాలన్నారు.

సోమవారం కోవిడ్ పరిస్థితులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. కోవిడ్ విస్తరణ, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను పరిశీలించి, వాటి పనితీరును స్వయంగా వైద్య నిపుణులను అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా వైరస్ విస్తరిస్తున్న విషయాన్ని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కరోనా కొత్త వేరియంట్ నేపథ్యంలో మార్పు చేయాల్సిన మందుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఆ మేరకు హోం కిట్‌లో మార్పులు చేయాలన్నారు. వైద్యనిపుణులతో సంప్రదించి ఇవ్వాల్సిన మందులను సిద్ధం చేయాలన్నారు. అంతేకాక చికిత్సలో వినియోగించే మందుల నిల్వలపై సమీక్ష చేయాలని, అవసరం మేరకు వాటిని కొనుగోలుచేసి సిద్ధంగా ఉంచుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రంలో 104 కాల్ సెంటర్‌ను బలంగా ఉంచాలన్న సీఎం జగన్.. ఎవరు కాల్‌చేసినా వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కోవిడ్ కేర్ సెంటర్లను కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు. నియోజకవర్గానికి ఒక కోవిడ్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.

# తల్లిని హతమార్చిన తనయుడి అరెస్టు



నెల్లూరు జనవరి 10:తల్లిని హతమార్చిన తనయుడిని నెల్లూరు వేదయపాలెం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వేదాయపాళెం స్టేషన్లలో ఇన్ ఛార్జి డీఎస్పీ వై హరినాథ్రెడ్డి కేసుకు సంబంధించి పూర్వాపరాలు విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. గత నెల పందొమ్మిదివ తేదీ పెదపాలెం చంద్రమౌళినగర్లో లక్ష్మి అనే మహిళ అనుమానాస్పద స్థితిలో హత్యకు గురైంది.

తన తల్లిని గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచార యత్నానికి పాల్పడి హతమార్చారని కుమారుడు సాయితేజ భాజాపాలు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన వేదాయపాలెం ఇన్ స్పెక్టర్ కె నర్సింహారావు పలు కోణాల్లో విచారించి కుమారుడే తల్లిని హతమార్చాడని నిగ్గుతేల్చారు. భర్త చనిపోయి ఒంటరిగా జీవిస్తున్న లక్ష్మి ఇతరులతో వివాహేతర సంబంధాలు కొనసాగిస్తుందని కక్ష పెంచుకున్న కుమారుడు సాయితేజ ఆమెను గొంతు నులిమి హతమార్చాడు. అనంతరం ఆమె శరీరం మీద కొన్ని గాయాలు చేసి గుర్తుతెలియని దుండగులు ఎవరో ఆమెపై అత్యాచారానికి యత్నించి ఆమెను హతమార్చారని నమ్మించే ప్రయత్నం చేశాడు. వేదాయపాలెం ఇన్ స్పెక్టర్ కె నర్సింహారావు నిందితుడిని సోమవారం అరెస్టు చేశారు.

# యూపీలో మరో వివాదం.. "80 వర్సెస్ 20" అంటూ యోగి కామెంట్స్..

న్యూఢిల్లీ, జనవరి 10:అసెంబ్లీ ఎన్నికల వేళ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ చేసిన మతపరమైన వ్యాఖ్యలు ఇప్పుడు పెనుదుమారమే రేపుతున్నాయి. దేశంలో అత్యధిక జనాభా కలిగిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలను "80 వర్సెస్ 20 వార్" అని బీజేపీ నేత, సీఎం యోగి కామెంట్ చేయడం వివాదాస్పదమవుతోంది. యోగీ కావాలనే మత పరమైన విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని.. 80శాతం మంది హిందువులు, 20శాతం మంది మైనార్టీలు ఉన్నారని వ్యతిరేఖ వ్యాఖ్యలు చేస్తున్నారని ప్రత్యర్థి పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు.

ఈ మధ్య ఒక న్యూస్ చానల్ తో యోగి మాట్లాడుతుండగా బ్రాహ్మణ ఓట్లపై ఒక ప్రశ్న ఎదురైంది. దీంతో సీఎం యోగీ దానికి బదులుగా "పోటీ చాలా రసవత్తరంగా ఉంటుంది.. ఫైట్ ఇప్పుడు 80 వర్సెస్ 20గా మారింది" అన్నారు. "80 శాతం మంది జాతీయవాదం, సుపరిపాలన, అభివృద్ధికి మద్దతు పలుకుతున్నారు. అలాంటి వారు తప్పకుండా బీజేపీకి సపోర్టుగా నిలుస్తారు. వ్యతిరేకించే వారు, మాఫియా, నేరగాళ్లకు సపోర్టు చేసేవాళ్లు, రైతు వ్యతిరేకులు మరో 20శాతం మంది ఉంటారు" అని తెలిపారు. 80శాతం మంది సపోర్టుతో బీజేపీ గెలిచి తీరుతుంది అని యోగి ధీమా వ్యక్తం చేశారు.

# జిల్లాల స్థాయిలో తగిన ఆరోగ్య మౌలిక వసతులు ఉండేలా చూడాలి: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జనవరి 10: దేశంలో కోవిడ్-19 మహమ్మారి పరిస్థితిని అంచనా వేయడం కోసం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ తన అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఆరోగ్య మౌలిక సదుపాయాలు, వ్యూహాలు, ప్రస్తుత సన్నద్ధత, దేశంలో టీకాల కార్యక్రమం పురోగతి, కోవిడ్-19 కొత్తరకం ఒమిక్రాన్ వైరస్ వ్యాప్తి-ప్రజారోగ్యంపై దాని ప్రభావాలు తదితరాలపై ఆయన ఈ సందర్భంగా సమీక్షించారు. ప్రస్తుతం ప్రపంచమంతటా కేసుల నమోదులో పెరుగుదలను ఆరోగ్య శాఖ కార్యదర్శి వివరణాత్మకంగా ప్రదర్శించారు. అదేవిధంగా కేసుల పెరుగుదల, అత్యధిక వ్యాధి నిర్ధారణ ఫలితాలపై నివేదికల ప్రకారం దేశంలోని వివిధ రాష్ట్రాలు, జిల్లాల్లో కోవిడ్-19 స్థితిగతులను అధికారులు వివరించారు. అంతేకాకుండా భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనడంపై రాష్ట్రాలకు మద్దతు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా చేపట్టిన కృషిని కూడా విశదీకరించారు. అలాగే కేసుల ఉధృతికి సంబంధించిన అంచనాలను కూడా అందజేశారు.

అత్యవసర కోవిడ్ ప్రతిస్పందన ప్యాకేజీ (ఈసీఆర్‌పీ-2) కింద ఆయా రాష్ట్రాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాలు, పరీక్షల సామర్థ్యం, ఆక్సిజన్?సీయూ పడకల లభ్యత, కోవిడ్ అత్యవసర మందుల ముందస్తు నిల్వల తదితరాల పెంపునకు ఇస్తున్న మద్దతు గురించి ప్రధానమంత్రికి అధికారులు వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ- జిల్లాల స్థాయిలో తగిన ఆరోగ్య మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. దీనికి సంబంధించి రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూండాలని అధికారులను కోరారు. టీకాల కార్యక్రమంపై దేశంలో సాగుతున్న కృషి గురించి అధికారులు తమ వివరణలో ప్రముఖంగా దృష్టి సారించారు.

గడచిన 7 రోజుల వ్యవధిలోనే దేశంలోని 15-18 ఏళ్ల యువజనంలో 31 శాతానికి తొలి మోతాదు టీకాలివ్వడం పూర్తయినట్లు తెలిపారు. అయితే, యువజనులకు టీకా కార్యక్రమాన్ని ఉద్యమ స్థాయిలో మరింత వేగిరపరచాల్సిందిగా ప్రధాని స్పష్టం చేశారు.

సమావేశంలో సమగ్ర చర్చ అనంతరం- కేసులు ఎక్కువగా నమోదవుతున్న ఆవాస సముదాయాల్లో ముమ్మర నియంత్రణ, పటిష్ఠ నిఘా కొనసాగించాలని గౌరవనీయ ప్రధానమంత్రి సూచించారు. అలాగే ప్రస్తుతం కేసులు అధికంగా నమోదయ్యే రాష్ట్రాలకు అవసరమైన సాంకేతిక సహాయం అందించాలని ఆదేశించారు. దీంతోపాటు వైరస్ వ్యాప్తి నిరోధానికి కొత్త జీవన విధానం రూపంలో మాస్కుల ప్రభావశీల వాడకం, భౌతిక దూరం పాటింపువంటి చర్యల అవసరాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. తేలికపాటి/లక్షణాలు లేని కేసుల విషయంలో ఏకాంత గృహవైద్యం పద్ధతిని సమర్థంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతయినా ఉందని ప్రధాని స్పష్టం చేశారు.

దీంతోపాటు సమాజానికి వాస్తవ సమాచారం విస్తృత స్థాయిలో చేరేలా ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్ర-నిర్దిష్ట నేపథ్యాలు, ఉత్తమాచరణలు, ప్రజారోగ్య ప్రతిస్పందనపై చర్చల దిశగా ముఖ్యమంత్రులతో సమావేశాలు నిర్వహించాలని ప్రధాని చెప్పారు.

ప్రస్తుత కోవిడ్ కేసులతో సమాంతరంగా కోవిడేతర ఆరోగ్య సేవలు కొనసాగేలా చూడాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. దీంతోపాటు మారుమూల, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సంబంధ మార్గనిర్దేశం కోసం దూరవైద్య విధాన వినియోగం కొనసాగేలా చూడాలని కూడా చెప్పారు. కోవిడ్-19 నిర్వహణలో ఇప్పటిదాకా ఆరోగ్య కార్యకర్తలు నిర్విరామ సేవలు అందిస్తుండటంపై ప్రధానమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలతోపాటు ముందువరుస సిబ్బంది కూడా ముందుజాగ్రత్త టీకాలివ్వడాన్ని ఉద్యమ తరహాలో విస్తరింపజేయాలని ఆయన సూచించారు. వైరస్ నిరంతర పరిణామం నేపథ్యంలో జన్యుక్రమ నమోదుసహా పరీక్షలు, టీకాలు, ఔషధపరమైన ఆవిష్కరణలకు సంబంధించి నిర్విరామ శాస్త్రీయ పరిశోధన కొనసాగాలని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

ఈ సమీక్ష సమావేశంలో-కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ అమిత్ షా, ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, ఆ శాఖ సహాయమంత్రి శ్రీమతి భారతి ప్రవీణ్ పవార్, నీతి ఆయోగ్ (ఆరోగ్య విభాగం) సభ్యుడు డాక్టర్ వి.కె.పాల్, కేంద్ర మంత్రిమండలి కార్యదర్శి శ్రీ రాజీవ్ గౌబా, హోంశాఖ కార్యదర్శి శ్రీ ఎ.కె.భల్లా, కేంద్ర ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ, (ఔషధవిభాగం) కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్, బయోటెక్నాలజీ విభాగం కార్యదర్శి డాక్టర్ రాజేష్ గోఖలే, 'ఐసీఎంఆర్' డైరెక్టర్ జనరల్ డాక్టర్ బలరామ్ భార్గవ, 'ఎన్‌హెచ్‌ఏ' సీఈవో ఆర్.ఎస్.శర్మలతోపాటు ఔషధ, పౌర విమానయాన, విదేశాంగ శాఖల కార్యదర్శులు 'ఎన్‌డీఎంఏ'సభ్యుడుసహా ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు.

# డిసెంబర్ 26 వ తేదీని 'వీర్ బాల్ దివస్'గా ప్రకటించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 10:ఈ రోజు న శ్రీ గురు గోబింద్ సింహ్ జీ యొక్క ప్రకాశ్ పర్వ్ తాలూకు శుభప్రదమైన సందర్భం కావడం తో, సాహిబ్ జాదా జోరావర్ సింహ్, సాహిబ్ జాదా ఫతేహ్ సింహ్ ల ప్రాణసమర్పణానికి గుర్తు గా ఈ సంవత్సరం మొదలుకొని డిసెంబర్ 26వ తేదీ ని 'వీర్ బాల్ దివస్' గా పాటించడం జరుగుతుంది అంటూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రకటన చేశారు.

"ఈ రోజు న, శ్రీ గురు గోబింద్ సింహ్ జీ యొక్క ప్రకాశ్ పర్వ్ తాలూకు మంగళప్రద సందర్భం లో, ఈ సంవత్సరం నుంచి డిసెంబర్ 26వ తేదీ ని 'వీర్ బాల్ దివస్' గా పాటించడం జరుగుతుంది అనే సంగతి ని మీకు తెలియజేస్తున్నందుకు నాకు గర్వం గా ఉంది. ఇది సాహిబ్ జాదే ల సాహసం తో పాటు న్యాయం కోసం వారు తీసుకొన్న సంకల్పానికి గాను దీటైనటువంటి శ్రద్ధాంజలి అవుతుంది.

సాహిబ్ జాదా జోరావర్ సింహ్ మరియు సాహిబ్ జాదా ఫతహ్ సింహ్ లను వారు ప్రాణాల తో ఉండగానే ఒక గోడ లో పూడ్చిపెట్టడం తో వారు ఇద్దరూ ప్రాణ సమర్పణం చేసిన దినం నాడే 'వీర్ బాల్ దివస్' ను నిర్వహించుకోవడం జరుగుతుంది. ఆ ఇద్దరు గొప్ప బాలకులు కూడాను ధర్మం యొక్క పవిత్ర సిద్ధాంతాల ను ఎడబాయడం కంటే మృత్యువు ను వరించారు.మాత గుజ్ రీ, శ్రీ గురు గోబింద్ సింహ్ జీ మరియు నలుగురు సాహిబ్ జాదే ల వీరత్వం, వారి ఆదర్శాలు లక్షల కొద్దీ ప్రజల కు శక్తి ని ప్రసాదించేటటువంటివి. వారు అన్యాయానికి ఎన్నటికీ తలొగ్గలేదు. వారు అందరిని కలుపుకొనిపోయేటటువంటి మరియు సామంజస్యం నిండినటువంటి ఒక ప్రపంచం ఏర్పడాలి అని తలపోశారు. వారిని గురించి మరింత ఎక్కువ మంది తెలుసుకోవడం ఇకనైనా జరగవలసివున్నది." అని పేర్కొన్నారు.

# మకర సంక్రాంతి రోజు గ్లోబల్ సూర్య నమస్కార్ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్న ఆయుష్ మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జనవరి 10:కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ 14 జనవరి 2022న ప్రపంచవ్యాప్తంగా 75 లక్షల మంది కోసం గ్లోబల్ సూర్య నమస్కార్ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. సూర్యుడు ఉత్తరార్థ గోళంలోకి వెళ్లే మకర సక్రాంతి రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ఈ శుభ తరుణాన్ని గుర్తు చేసుకొంటూ మకర సంక్రాంతి రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యం, సంపద మరియు ఆనందాన్ని ప్రసాదించినందుకు 'ప్రకృతి తల్లి'కి కృతజ్ఞతలు తెలియజేస్తారు. ఈ రోజున, 'సూర్య నమస్కారం'లో సూర్యునికి నమస్కారంగా అందించబడుతుంది, సమస్త జీవరాశులను పోషించేలా సూర్యుడు అందిస్తున్న ప్రతి కిరణానికి తగిన కృతజ్ఞతాభావాన్ని ప్రదర్శించేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. సూర్యుడు శక్తి ప్రాథమిక వనరుగా ఉంటూ ఆహార గొలుసు యొక్క కొనసాగింపుకు మాత్రమే కాకుండా, మానవుల మనస్సు మరియు శరీరాన్ని కూడా శక్తివంతం చేస్తున్నాడు. శాస్త్రీయంగా సూర్య నమస్కారం వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుంది. జీవశక్తినీ మెరుగుపరుస్తుంది, ప్రస్తుత మహమ్మారి వ్యాప్తి పరిస్థితులలో మన ఆరోగ్యానికి ముఖ్యమైనది.సూర్యుడి వల్ల మానవ శరీరానికి విటమిన్-డి అందించబడుతుంది, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని వైద్య శాఖలలో విస్తృతంగా సిఫార్సు చేయబడింది. సామూహిక సూర్య నమస్కార్ ప్రదర్శన వాతావరణ మార్పు మరియు గ్లోబల్ వార్మింగ్ సందేశాన్ని తీసుకువెళ్లడానికి కూడా ఉద్దేశించబడింది. వాతావరణ స్పృహ తప్పనిసరి అయిన నేటి ప్రపంచంలో, రోజు వారీ జీవితంలో సోలార్ ఇ-ఎనర్జీ (గ్రీన్ ఎనర్జీ) అమలు చేయడం వల్ల భూగోళానికి ప్రమాదకరంగా మారిన కర్బన్ ఉద్గారాలను బాగా తగ్గిస్తుంది. ఇంకా, ఈ కార్యక్రమం మన సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక వారసత్వంలో మకర సంక్రాంతి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. సూర్య నమస్కార్ అనేది శరీరం మరియు మనస్సు యొక్క సమన్వయంతో 12 దశల్లో ప్రదర్శించబడే 8 ఆసనాల సమితి. ఇది ప్రాధాన్యంగా తెల్లవారుజామున నిర్వహించబడుతుంది.

# ప్రతిష్ఠాత్మక వారోత్సవం సందర్భంగా ఈనెల 10 నుంచి 16 వరకు ఆజాదీకా అమృత్ మహోత్సవ్

న్యూఢిల్లీ, జనవరి 10:భారత దేశ ప్రజల ఘన చరిత్ర, సంస్కృతి, విజయాలను, 75 సంవత్సరాల ప్రగతిశీల భారతదేశాన్ని స్మరించుకునేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన చొరవ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్. ఈ చొరవలో భాగంగా, భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ప్రతిష్ఠాత్మక వారోత్సవాలను జనవరి 10 నుంచి 16, 2022 వరకు జరుపుకోనుంది.

వృద్ధిని వేగవంతం చేసి, ఉద్యోగ కల్పనను సృష్టించే ఉత్పాదక వస్తువుల రంగం, ఆటోమోటివ్ సహా మొత్తం హరిత, సాంకేతికతో నడిచే, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడగల ఉత్పత్తిరంగాన్ని అభివృద్ధి చేయడంపై భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ దృష్టి కేంద్రీకరించింది.

ఈ ప్రతిష్ఠాత్మక వారోత్సవం సందర్భంగా హైదరాబాద్, పూణె, ఝాన్సీ, భోపాల్, బెంగళూరు, హరిద్వార్ సహా దేశవ్యాప్తంగా తన సిపిఎస్ఇలు, స్వయంప్రతిపత్తిగలిగిన సంస్థల సమన్వయంతో భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల సందర్భంగా పలు కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికను రూపొందించింది. ఈ కార్యక్రమాలు పూణెలోని ఆటోమేటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఆర్ఎఐ), ఆంద్రూ యూల్ ఉ కంపెనీ లిమిటెడ్ (ఎవైసిఎల్), భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బిహెచ్ఇఎల్), బ్రైత్‌వైట్ బర్న్ ఉ జెస్సోప్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (బిబిజె), కోల్‌కతా, బ్రిడ్జ్ అండ్ రూఫ్ లిమిటెడ్ (బిఅర్), కోల్‌కతా, సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సిసిఐ), సెంట్రల్ మాన్యుఫాక్చరింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (సిఎంటిఐ), బెంగళూరు, ఇంజినీరింగ్ ప్రాజెక్ట్స్ (ఇండియా) లిమిటెడ్ (ఇపిఐఎల్), ఫ్లూయిడ్ కంట్రోల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎఫ్‌సిఆర్ఐ), పాలక్కడ్, హిందుస్తాన్ మెషీన్ టూల్స్ లిమిటెడ్ (హెచ్ఎంటి), హిందుస్తాన్ సాల్ట్స్ లిమిటెడ్ / సంబార్ సాల్ట్స్ లిమిటెడ్ (హెచ్ఎస్ఎల్/ ఎస్ఎస్ఎల్), తదితర ప్రాంతాలలో ఈ కార్యక్రమాలు జరుగనున్నాయి.

దృష్టి యాక్షన్ఏ 75, ఐడియాస్ఏ75, రిసాల్వ్ఏ75, ఆవిష్కరణ, ఉత్పత్తి శ్రేష్ఠత, ఆత్మనిర్భర్ భారత్, పర్యావరణ ఉ సుస్థిరత, స్వచ్ఛ భారత్, స్వాస్థ భారత్‌లలో పోరాటం, స్వాతంత్ర్య పోరాటంలో గుర్తింపు రాని వీరులు, అన్న ఇతివృత్తాలపై ఉండనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ, సాంకేతిక ప్రదర్శనలు, యంత్ర సంబంధ ఎగ్జిబిషన్లు, సెమినార్లు, వెబినార్లు, నిపుణుల ఉపన్యాసాలు, యోగ, ధ్యాన సెషన్లు, ఆరోగ్య శిబిరాలు, పారిశుధ్య డ్రైవ్‌లు, స్వాతంత్ర్యపోరాటం, ఉద్యమం తదితరాలపై పోటీలు జరుగనున్నాయి.

వారంరోజుల పాటు సాగే వేడుకలలో కార్యక్రమాలు, కార్యకలాపాలలో మొత్తం ప్రభుత్వ వైఖరి, ప్రజల భాగస్వామ్యం లేదా జన్‌భాగీదారీపై దృష్టి అధికంగా ఉండనుంది. ఈ కార్యక్రమాలు, కార్యకలాపాల సందర్భంగా కోవిడ్-19కు ప్రోటోకాళ్ళకు అనుగుణమైన సామాజిక దూరం, పరిశుద్ధత పాటించేలా చూడాలని ఉత్తర్వులను జారీ చేశారు. ఈ కార్యక్రమాలను/ కార్యకలాపాలను నిర్వహించేందుకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ దృశ్య మాధ్యమాలను ఉపయోగించడంపై దృష్టి పెడుతున్నారు.

# బంగారం ధరలపై కరోనా ప్రభావం

హైదరాబాద్, జనవరి 10:అన్నపూర్ణ మ్యారేజెస్ వరల్డ్ వైడ్‌గా తెలుగు వారు ఎక్కడున్నా అన్ని కులముల వారికి పెళ్లి సంబంధములు కుదర్చడంలో టాప్ పొజిషన్సం॥ 93979 79750బంగారం, వెండి ధరలపై కరోనా ప్రభావం కనిపిస్తోంది. గత వారం బంగారం ధరలు భారీగా క్షీణించాయి. గత సోమవారం రూ. 48వేల మార్క్ పైన ప్రారంభమైన బంగారం ధర.. వారం ముగిసే సరికి రూ. 6 వందల వరకు క్షీణించి రూ. 47,500 దిగువకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధరలు 18వందల డాలర్ల దిగువకు పతనమయ్యాయి. వెండి ధరలు కూడా భారీగా పతనమయ్యాయి.

అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు క్షీణించడంతో పసిడి రెండు నెలల కనిష్ఠానికి చేరింది. ఓవైపు ఒమైక్రాన్ కేసులు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్నప్పటికీ ఫెడ్ వడ్డీరేటు పెరుగుతుందనే ఇంట్ నేపథ్యంలో పసిడి ధర క్షీణించింది. కాగా బంగారం ధర 2022 తొలి అర్ధ సంవత్సరంలో భారీగా పడిపోయి.. రెండో అర్ధ సంవత్సరంలో రూ. 55వేలకు చేరుకునే అవకాశముందని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# తరగతుల నిర్వహణపై విద్యాశాఖ ప్రణాళి కలు

హైదరాబాద్, జనవరి 10:తెలంగాణ రాష్ట్రంలో కరోనా మళ్లి విజృంభిస్తుండటంతో విద్యాశాఖ అలర్ట్ అయ్యింది. రానున్న నాలుగు వారాల్లో కరోనా కేసులు భారీగా పెరిగే అవకాశం ఉందని వైద్యారోగ్యశాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో తరగతుల నిర్వహణపై విద్యాశాఖ ప్రణాళి కలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఫస్ట్, సెకండ్ వేవ్‌లో కరోనా ప్రభావం విద్యారంగంపై ఏ విధంగా పడిందో అందరికీ తెలిసిందే. దాదాపు 11 నెలల వరకు ప్రత్యక్ష తరగతులకు విద్యార్థులు దూరమవగా, రెండో అకాడ మిక్ ఇయర్‌లో సరిగ్గా క్లాసులు వినకుండానే పై తరగతులకు వెళ్లారు. ఈ క్రమంలో గత ఫస్ట్, సెకండ్ వేవ్ అనుభవాల నుంచి ప్రస్తుతం థర్డ్ వేవ్ వస్తున్న నేపథ్యంలో తరగతుల నిర్వహణపై ముందస్తుగా ఎలాంటి ప్రణాళికలు రచించాలనే దానిపై విద్యాశాఖ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత మూడునాలుగు రోజులుగా రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు సంఖ్య 2 వేలకు పైగా నమోదవుతోంది.

ఈ విషయాన్ని ముందే పసిగట్టి అలర్ట్ అయిన ప్రభుత్వం వైద్యారోగ్య శాఖ సూచన మేరకు రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలకు ఈనెల 8 నుంచి 16వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. లేకుంటే విద్యా సంస్థలకు సెలవులను షెడ్యూల్ ప్రకారం కాస్త ఆలస్యంగా ఇచ్చివుంటే విద్యార్థులు కరోనా బారినపడే అవకాశం లేకపోలేదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ రాష్ట్రంలో సంక్రాంతి తర్వాత కేసులు మరింతగా పెరిగితే ఏం చేయాలనే దానిపై అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఒకవేళ థర్డ్ వేవ్ పీక్ స్టేజ్‌కి వెళ్తే ప్రత్యక్ష తరగతులతోపాటు ఆన్‌లైన్, డిజిటల్ క్లాసులు నిర్వహించాలనే అంశాన్ని పరిశీలిస్తున్నట్లుగా సమాచారం.

### తల్లిదండ్రుల్లో మళ్లి అదే భయం

2020-21 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు కేవలం ఒకే ఒక్క నెల ప్రత్యక్ష తరగతులు జరగ్గా, మిగతా క్లాసులన్నీ ఆన్‌లైన్‌లోనే జరిగాయి. దీంతో విద్యా ర్థుల చదువుల్లో తీవ్ర మార్పులొచ్చాయి. గతంలో పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన వారు సైతం కొన్ని సబ్జెక్టుల్లో చదవడం, రాయడం మర్చిపోయారు. ఆ తర్వాత కరోనా కాస్త తగ్గుముఖం పట్టాక 2021-22 విద్యా సంవత్సరంలో జులైలో ఆన్‌లైన్, డిజిటల్ క్లాసులు ప్రారంభం కాగా, సెప్టెంబర్ 1 నుంచి ప్రత్యక్ష తరగతులు మొదలయ్యాయి. అయినా కానీ కరోనా భయంతో తమ పిల్లలను పాఠశాలలకు పంపేందుకు అప్పట్లో విద్యార్థుల తల్లిదండ్రులు అంతగా ఆసక్తి చూపించలేదు. క్రమంగా జిల్లాల్లో కేసులు జీరోకి పడిపోవడం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు వంద కేసుల వరకే నమోదవడంతో విద్యావ్యవస్థ గాడిలో పడింది. ఈలోపే కేసులు ఎక్కువయ్యాయి. కరోనా కారణంగా మళ్లి స్కూళ్లు మూతపడే పరిస్థితి తలెత్తడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో మళ్లి భయాందోళనలు నెలకొన్నాయి. వాస్తవానికి చాలా మంది సంక్రాంతి సెలవులకు రెండు మూడ్రోజుల ముందు నుంచే తమ పిల్లలను పాఠశాలలకు పంపలేదు. ఇదే పరిస్థితి రానున్న రోజుల్లోనూ ఉంటే విద్యార్థులను విద్యాసంస్థలకు పంపించేందుకు తల్లిదండ్రులు వెనుకంజ వేసే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని ముందే ఊహించిన ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు మరింత అలర్టయ్యారు. పండగ సెలవుల తర్వాత ఆఫ్‌లైన్ క్లాసులతో పాటు ఆన్‌లైన్, డిజిటల్ క్లాసులనూ నడిపించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం.

### ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్ పాఠాలు

ముందస్తు షెడ్యూల్ ప్రకారం సంక్రాంతి సెలవులు ఈనెల 11 నుంచి పాఠశాలలకు, 13 నుంచి కళాశాలలకు ఇవ్వాల్సి ఉంది. కానీ కరోనా నేపథ్యం లో ఈనెల 8 నుంచే ప్రభుత్వం సెలవులు ఇచ్చేసింది. దాంతో విద్యా సంస్థలు తిరిగి 17 నుంచి ప్రారంభం కానున్నాయి. కానీ రాష్ట్రంలో కరోనా కేసులు కొన్ని రోజులుగా నమోదైన వివరాలను ఒకసారి పరిశీలిస్తే ఈనెల 2వ తేదీన 274 కొత్తగా కరోనా కేసులు నమోదైతే ఈనెల 3న 482, 4న 1052, 5న 1520, 6న 1913, 7న 2295, 8న 2606గా నమోదయ్యాయి. పాజిటివ్ కేసుల సంఖ్య క్రమంగా రోజురోజుకీ పెరుగుతూ పోతోంది. దీంతో రానున్న రోజుల్లో పాజిటివిటీ రేటు రాష్ట్రంలో ఇలానే ఉంటే ఈనెల 17 నుంచి పున:ప్రారంభం కావాల్సిన విద్యాసంస్థలు పూర్తి స్థాయిలో తెరుచుకునే పరిస్థితి లేదనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. దాంతో మరికొన్ని రోజులు సెలవులను పొడిగించే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే ఇంటర్ విద్యార్థులకు 15 రోజుల ఆన్‌లైన్, డిజిటల్ క్లాసుల షెడ్యూల్‌ను అధికారులు ప్రకటించారు. రానున్న రోజుల్లో పాఠశాలల, యూనివర్సిటీ విద్యార్థులకు సైతం ఆన్‌లైన్, డిజిటల్ క్లాసులతో పాటు ప్రత్యక్ష తరగతులకూ అనుమతులు ఇచ్చే అవకాశం లేకపోలేదని ప్రస్తుత పరిస్థితుల రిత్యా స్పష్టమవుతోంది. ఈనేపథ్యంలో విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు.

# తీరు మారక పోతే పీడీ యాక్ట్ .. రౌడీషీటర్లకు కౌన్సెలింగ్..



పెద్దపల్లి,జనవరి 10: గతంలో నేర చరిత్ర గలవారు సత్ప్రవర్తనతో వుండాలని పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సర్కిల్ పరిధిలోని పెద్దపల్లి ధర్మారం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల 138 మంది రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్నవారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు.

తీరు మారకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, షీటర్లపై పిడి యాక్ట్ పెట్టేందుకు సైతం వెనకాడమన్నారు. మంచిగా జీవిస్తే భవిష్యత్తులో షీట్లు తొలగిస్తామని, చట్టవిరుద్ధంగా పని చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్సైలు రాజేష్, రాజ వర్ధన్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుబంధు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే యాదయ్య

రంగారెడ్డి, జనవరి 10:రైతుబంధు దేశానికే ఆదర్శమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి ఇల్లు షాబాద్ మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో రైతు బంధు సంబరాల్లో భాగంగా కకులూరు గ్రామంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ? రైతు బంధు ఇచ్చి ఆదుకుంటున్నారన్నారు. రైతుబంధుతో రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల్లోని రైతులు ట్రాక్టర్లపై, ఎడ్లబండిపై ఊరేగింపు నిర్వహించి ఘనంగా రైతు వేదిక సంబరాలు నిర్వహించారు.

# వ్యవసాయ మార్కెట్ల యాక్సెస్‌తో భారత, అమెరికా వాణిజ్యానికి కొత్త ఉద్దీపన

న్యూఢిల్లీ, జనవరి 10:2021 నవంబర్ 23న జరిగిన 12వ భారతదేశం-అమెరికా టీపీఎఫ్ సమావేశానికి అనుగుణంగా వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ (డీఏసీడఎఫ్‌డబ్ల్యు) మరియు అమెరికా వ్యవసాయ శాఖ (యుఎస్‌డీఏ) 2 వర్సెస్ 2 అగ్రి మార్కెట్ యాక్సెస్ సమస్యలను అంటే తనిఖీ అమలుకు ఒక ఫ్రేమ్‌వర్క్ ఒప్పందంపై సంతకం చేశాయి. భారత మామిడి ఉ దానిమ్మ పంట ఉత్పత్తుల పర్యవేక్షణ బదిలీ మరియు భారతదేశం నుండి దానిమ్మ అరిల్స్ కోసం మార్కెట్ యాక్సెస్ మరియు అమెరికా చెర్రీస్ మరియు అమెరికా అల్ఫాల్ఫా ఎండుగడ్డి కోసం మార్కెట్ యాక్సెస్ పొందేలా ఈ ఒప్పందం వెసులుబాటు కల్పించనుంది. మామిడి, దానిమ్మ ఎగుమతులు జనవరి - ఫిబ్రవరి 2022 నుండి దానిమ్మ ఆరిల్ ఎగుమతులు ఏప్రిల్ 2022 నుండి ప్రారంభమవుతాయి. అమెరికా నుండి అల్ఫాల్ఫా ఎండుగడ్డి, చెర్రీస్ ఎగుమతులు ఏప్రిల్ 2022లో ప్రారంభమవుతాయి. అదనంగా, మంత్రివర్గ చర్చల ఆధారంగా, పశుసంవర్ధక పాడి పరిశ్రమ శాఖ (డీఏహెచ్‌డీ) కూడా అమెరికా పంది మాంసం కోసం మార్కెట్ యాక్సెస్‌ను అందించడానికి తన సంసిద్ధతను తెలియజేసింది. దానిని ఖరారు చేయడానికి తుది శానిటరీ సర్టిఫికేట్ యొక్క సంతకం కాపీని భాగస్వామ్యం చేయమని అమెరికా పక్షం అభ్యర్థించింది

# దుబ్బాక వంద పడకల దవాఖానను పరిశీలించిన ఎమ్మెల్సీ, అధికారులు



మెదక్, జనవరి 10:దుబ్బాకలో నిర్మించిన వంద పడకల దవాఖాన నాణ్యతా ప్రమాణాలను ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా దవాఖాన నిర్మాణంపై చర్చించారు. అలాగే ప్రధాన ద్వారానికి వాడిన డోర్ ఫ్రేమ్ నాణ్యతా లోపంపై క్వాలిటీ కంట్రోల్ అధికారితో ఓఒఅ ఫారూఖ్ హుస్సేన్ చర్చించారు.

# మానేరు వాగులో తాతా- మనవడు గల్లంతు.. మనవడు మృతి

కరీంనగర్ జనవరి 10 (నేటినిజం ప్రతినిధి): మానేరు వాగు దాటుతుండగా తాతా-మనవడు గల్లంతైన ఘటన పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్నపల్లి లో చోటు చేసుకుంది. మీర్జంపేట గ్రామానికి చెందిన మార్క దేవేందర్ తన మనవడితో కలిసి మానేరు వాగు దాటుతుండగా గల్లంతయ్యారు. వాగు ఒడ్డున ఉన్న రైతుల అరుపులతో గాలింపు ప్రారంభించారు. కొద్దిసేపటి తర్వాత అశ్వంత్ మృతదేహాన్ని వెలికితీశారు. దేవేందర్ కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు.

# ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం : కలెక్టర్ పమేలా సత్పతి

యాదాద్రి,జనవరి 10: షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతకు స్కిల్ డెవెలప్మెంట్ కోర్సులలో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు యాదాద్రి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో యువజన సర్వీసుల శాఖచే ఏర్పాటు చేయబడిన శిక్షణా కేంద్రంలో విద్యావంతులైన షెడ్యూల్ కులముల నిరుద్యోగ యువతకు జిల్లా షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ద్వారా పూర్తిగా ఉచిత వసతి, వసతి లేకుండా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గార్మెంట్ మేకింగ్ (టైలరింగ్), బ్యూటీషియన్, డొమెస్టిక్ ఎలక్ట్రీషియన్ కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని 7వ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత కలిగిన వారికి ఎంఎస్ ఆఫీస్ కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, 10వ తరగతి ఉతిర్ణత, లేదా ఫెయిల్ అయిన వారికి మొబైల్ సర్వీసింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఇట్టి కోర్సులకు గాను 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు అర్హులని, శిక్షణా కాలం 3 నెలలు ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి రూ. 1.5 లక్షలు ,పట్టణ ప్రాంతం వారికి రూ 2 లక్షలు మించరాదని చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు శిక్షణ పొందుటకుగాను ఆధార్, కుల ధృవీకరణ, స్థానిక ధృవీకరణ, ప్రస్తుత సంవత్సరపు ఆదాయ ధృవీకరణ మొదలైన ధృవ పత్రాలను జత చేసి ఈ నెల 25వ తేదీలోగా కార్యనిర్వాహక సంచాలకులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకారుల అభివృద్ధి సంస్థ పాత మున్సిపల్ కాంప్లెక్స్, యాదాద్రి భువనగిరి కార్యాలయమునకు పోస్టు ద్వారా, లేదా స్వయంగా అందజేయాలని కోరారు.

# వీడిన ఉత్కంఠ.. జల్లికట్టుపై సీఎం స్టాలిన్ కీలక నిర్ణయం

చెన్నై, జనవరి 10:: తమిళనాడు సాంప్రదాయ ఆట జల్లికట్టు నిర్వహణపై ఉత్కంఠ వీడింది. జల్లికట్టుపై సీఎం స్టాలిన్ సోమవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఏటా నిర్వహించే జల్లికట్టుకు ఈ ఏడాది కూడా అనుమతిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. దాంతోపాటు జల్లికట్టు కార్యక్రమ నిర్వహణపై తమిళనాడు ప్రభుత్వం పలు మార్గదర్శకాలను విడుదల చేసింది. పోటీల్లో పాల్గొనేందుకు కేవలం 300 మందికి మాత్రమే అనుమతించింది. అలాగే పోటీలను తిలకించేందుకు 150 మంది ప్రేక్షకులు లేదా 50 శాతం సిట్టింగ్ సామర్థ్యానికి (ఏది తక్కువ అయితే అది) అనుమతి ఇచ్చింది. పోటీదారులు, ప్రేక్షకులు రెండుడోసుల వ్యాక్సిన్ తీసుకోవాలని, పోటీల ప్రారంభానికి 48 గంటల ముందు కోవిడ్ నెగిటివ్ సర్టిఫికెట్ సమర్పించాలని ప్రభుత్వం తెలిపింది.

# రాష్ట్రంలో నైట్ కర్ఫ్యూ పై సీఎం కేసీఆర్ క్లారిటీ..

న్యూఢిల్లీ, జనవరి 10:తెలంగాణ రాష్ట్రంలో కరోనా కేసులు భారీగా పెరుగుతున్న సంగతి తెలిసిందే. న్యూ ఇయర్ ముందు వరకు కూడా పదులు , వందలు సంఖ్య లో కొత్త కేసులు వెలుగులోకి రాగా..న్యూ ఇయర్ అనంతరం ప్రతి రోజు కూడా రెండు వేలకు పైగా కొత్త కేసులు పుట్టుకొస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్కార్ రాష్ట్రంలో నైట్ కర్ఫ్యూ పెట్టె ఆలోచనలో ఉన్నట్లు?అది కూడా సంక్రాంతి పండగ అనంతరం పెట్టబోతుందనే వార్తలు వైరల్ గా మారాయి. ఈ క్రమంలో ఈ వార్తలపై సీఎం కేసీఆర్ క్లారిటీ ఇచ్చారు.ఆదివారం కరోనా కట్టడిపై సీఎం కేసీఆర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భాంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ లో నైట్ కర్ఫ్యూ అనే వార్తలను ఖండిస్తున్నాని..ఇంకా దీనిపై ఏ నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. రాష్ట్రంలో కరోనా వైరస్ వ్యాప్తి ని అరికట్టడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని..ప్రభుత్వ ఆస్పత్రులలో అన్ని సౌకర్యాలు చేపడుతున్నామని తెలిపారు. ఆక్సిజన్ బెడ్స్ తో పాటు మరిన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. కరోనా వైరస్, ఓమిక్రాన్ వేరియంట్ పట్ల ప్రజలు జగ్రత్తగా ఉండాలని ..ప్రజలందరూ కరోనా నిబంధనలు పాటించాలని తెలిపారు. అలాగే తెలంగాణలో ఈ నెల 20వ తేదీ వరకు కరోనా ఆంక్షలు పొడిగిస్తున్నట్లు తెలిపారు.పబుల్, రెస్టారెంట్ల, భౌతిక దూరం, మాస్కులు ధరించడం, ర్యాలీలు, ధర్నాలు, దీక్షలు, సభలకు అనుమతుల నిరాకరణ వంటి ఆంక్షాలను ప్రభుత్వం జనవరి 10 వ తేదీ వరకు అమలు చేయాలని ముందుగా నిర్ణయం తీసుకుంది. అయితే? ఆ గడువు ఈరోజు తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కరోనా కేసులు అలాగే పెరుగుతున్న నేపథ్యంలో? కరోనా ఆంక్షలను ఈ నెల 20 వ తేదీ వరకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

# గర్భిణులు, దివ్యాంగ ఉద్యోగులు కార్యాలయాలకు రానవసరం లేదు



న్యూఢిల్లీ, జనవరి 10:విధుల నిర్వహణకు గర్భిణులు, దివ్యంగ ఉద్యోగులు కార్యాలయాలకు రానవసరం లేదని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భూ శాస్త్రం, ప్రజా ఫిర్యాదులు,పెన్షన్లు, అణుశక్తి, పిఎంఓ, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రకటించారు. అయితే, వారు ఇళ్ల నుంచి విధులను నిర్వర్తించవలసి ఉంటుందని మంత్రి వివరించారు. మహమ్మారి మూడవ దశ నేపథ్యంలో ఉద్యోగులకు సంబంధించి సిబ్బంది వ్యవహారాలు,శిక్షణ మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు వివరించారు.

కంటైన్‌మెంట్ జోన్ ప్రాంతాల్లో నివసిస్తున్న అధికారులు, సిబ్బంది కి కూడా కార్యాలయాలకు రాకుండా మినహాయింపు ఇస్తున్నట్లు డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు. కంటైన్‌మెంట్ జోన్‌ను డీనోటిఫై చేసేంత వరకు ఈ మినహాయింపు ఉంటుందని అన్నారు.

అండర్ సెక్రెటరీ స్థాయి కంటే దిగువన ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల భౌతిక హాజరు వాస్తవ సంఖ్యలో 50%కి పరిమితం చేస్తామని డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. మిగిలిన 50% మంది ఉద్యోగులు ఇంటి నుంచి విధులు నిర్వహిస్తారని మంత్రి తెలియజేశారు. ఈ విధానాన్ని అమలు చేసేందుకు సంబంధిత అన్ని శాఖలు రోస్టర్‌ను సిద్ధం చేస్తాయని ఆయన తెలిపారు.

అయితే, కార్యాలయాలకు రాకుండా ఇళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎల్లప్పుడూ టెలిఫోన్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ వ్యవస్థల ద్వారా అందుబాటులో ఉండాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

వైరస్ ఇన్ఫెక్షన్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో సాధ్యమైనంత వరకు అధికారిక సమావేశాలను వీడియో కాన్ఫరెన్స్ పద్ధతిలో నిర్వహించాలని సూచిస్తూ సిబ్బంది వ్యవహారాలు,శిక్షణ మంత్రిత్వ శాఖ కార్యాలయ మెమో జారీ చేసిందని డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. తప్పనిసరి పరిస్థితుల్లో మినహా మిగిలిన అన్ని సమయాల్లో సందర్శకులను కలవరాదని ఆదేశాలు జారీచేసినట్లు మంత్రి తెలిపారు.

కార్యాలయ ఆవరణలో రద్దీని నివారించేందుకు అధికారులు/సిబ్బంది నిర్దిష్ట సమయ వేళలు పాటించాల్సి ఉంటుందని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు. (ఎ) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 వరకు మరియు (బి) ఉదయం 10 నుంచి సాయంత్రం 6.30 వరకు ఉండేలా వీటిని నిర్ణయించామని అన్నారు. అన్ని కార్యాలయాల్లో కోవిడ్ అనుగుణ ప్రవర్తనను తప్పనిసరిగా పాటించాలని అధికారులు/సిబ్బందిని ఆదేశిస్తూ సిబ్బంది వ్యవహారాలు,శిక్షణ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. తరచుగా చేతులు కడుక్కోవడం/శానిటైజేషన్ చేయడం, ఫేస్ మాస్క్/ఫేస్ కవర్ ధరించడం మరియు సామాజిక దూరాన్ని ఎల్లవేళలా పాటించాలని సిబ్బంది వ్యవహారాలు,శిక్షణ మంత్రిత్వ శాఖ అధికారులు/సిబ్బందికి సూచించింది.కార్యాలయం ఆవరణలో పరిశుభ్రత పాటిస్తూ, శుభ్రం చేసేందుకు చర్యలు అమలు చేయాలని మంత్రిత్వ శాఖ సూచనలు జారీ చేసింది. ముఖ్యంగా తరచుగా తాకే వస్తువులపై దృష్టి సారించాలని పేర్కొనడం జరిగింది. కార్యాలయ మెమోలో సిబ్బంది వ్యవహారాలు,శిక్షణ మంత్రిత్వ శాఖ ప్రకారం జారీ చేసిన మార్గదర్శకాలు 31 జనవరి 2022 వరకు అమలులో ఉంటాయని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి పరిస్థితిని బట్టి మార్గదర్శకాలను సవరిస్తామని మంత్రి తెలిపారు.

# వనమా రాఘవ బాధితులకు కాంగ్రెస్ నేతల పరామర్శ



భద్రాద్రి కొత్తగూడెం,జనవరి 10: జిల్లా పాల్వంచలో రామకృష్ణ కుటుంబం ఆత్మహత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు అన్నారు. సోమవారం కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన పాల్వంచలో పర్యటించారు. వనమా రాఘవ బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రతి ఒక్క బాధిత కుటుంబానికి న్యాయం జరిగేవిధంగా పోలీస్ అధికారాలు చిత్తశుద్ధితో విచారణ జరిపించాలని కోరారు. వనమా వెంకటేశ్వరరావును తక్షణమే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. తండ్రి పదవి అడ్డం పెట్టుకొని రాఘవ అరాచకాలు 30 సంవత్సరాలుగా చేస్తున్నాడని ఆరోపించారు.

ఈ విషయంపై డిజిపి పూర్తి స్థాయిలో న్యాబద్ధమైన విచారణ జరిపించాలన్నారు. రాఘవను జైలు నుండి బయటకు రాకుండా చూసి విచారణ జరిపించాలన్నారు. బయటకు వస్తే బాధితులను ప్రభావితం చేస్తాడని వనమా వెంకటేశ్వరరావును మొదటి ముద్దాయిగా చేర్చి పదవి నుండి తొలగించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు.

# రైతుల గుండెల్లో కేసీఆర్ దేవుడు: ఎమ్మెల్యే పైళ్ల



పెద్దపలి, జనవరి 10: రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం ప్రపంచ చరిత్రలో నిలచిపోనుందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరిలో రైతు బంధు వారోత్సవాలలో భాగంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఎడ్ల బండిపై కూర్చొని ర్యాలీలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతన్నల గుండెల్లో దేవుడిగా సీఎం కేసీఆర్ నిలిచాడన్నారు. తెలంగాణలో పండుగలా రైతుబంధు వారోత్సవాలు జరుగుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. రైతన్నలకు గౌరవం దక్కించిన ఏకైక ప్రభుత్వం టీఆరెస్ అని అన్నారు. రైతన్నలను లక్షాధికారులను చెయ్యడమే లక్ష్యంగా రాష్ట్రంలో అనేక రైతు సంస్కరణలను సీఎం తీసుకొచ్చారన్నారు.

# కోవిడ్ పంజా.! అప్రమత్తమైన వైద్య ఆరోగ్య శాఖ..

వికారాబాద్, జనవరి 10: జిల్లాలో కోవిడ్ కేసుల సంఖ్య రెట్టింపు అవుతోంది. ఒకవైపు కోవిడ్.. మరోవైపు ఒమిక్రాన్ వైరస్ వ్యాప్తితో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ప్రభుత్వం సైతం వైరస్ వ్యాప్తిని కట్టడి చేసేందుకు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. సోమవారం వరకు ఉన్న ఆంక్షలను ఈనెల 20 వరకు పొడగించారు. మరోవైపు వైరస్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి సెలవులు రద్దు చేశారు. జిల్లా అంతటా కోవిడ్ పరీక్షల సంఖ్యను భారీగా పెంచారు. కోవిడ్ కేసుల సంఖ్య పెరిగితే ఎదుర్కొనేందుకు వైద్య శాఖ సిద్ధమైంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులలో వసతులను పెంచారు. ఇక కోవిడ్ కట్టడికి ప్రభుత్వం జారీ చేసిన ఆంక్షలను జిల్లాలో కఠినంగా అమలు చేసేందుకు పోలీసు శాఖ ఏర్పాట్లు చేసింది. జిల్లాలో కోవిడ్ పంజా విసరడంతో ప్రజలలో ఆందోళన మరింత పెరిగింది.

కోవిడ్‌పై పోరుకు ప్రభుత్వం అన్ని శాఖలను అప్రమత్తం చేసింది. జిల్లా యంత్రాంగం మొత్తం కోవిడ్ కట్టడికి రంగంలోకి దిగింది. ఇక జిల్లాలో కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నాయి. చాలా కేసులు వెలుగులోకి రావడం లేదు. జిల్లాలోని తాండూరు, కొడంగల్ లాంటి ప్రాంతాలు రాష్ట్ర సరిహద్దులో ఉన్నాయి. ఈ ప్రాంతాలకు నిత్యం పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చివెళుతున్నారు. పొరుగు రాష్ట్రం అయిన కర్ణాటకలో వైరస్ కేసులు భారీగా నమోదు అవుతున్నాయి. దీని ప్రభావం జిల్లాలోని తాండూరు ప్రాంతంపై అధికంగా కనిపిస్తోంది. తాండూరులో కోవిడ్ పాజిటివ్ కేసులు రోజురోజుకు అధికం అవుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలోని కోవిడ్ యాక్టివ్ కేసులలో అధికంగా తాండూరులోనే ఉన్నాయి. జిల్లాలోని ఇతర ప్రాంతాలలో కూడా కోవిడ్ పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయి. సంక్రాంతి పర్వదినం వస్తుండడంతో మార్కెట్‌లకు ప్రజలు పోటెత్తుతున్నాయి. దీంతో కోవిడ్ కేసులు పెరిగే అవకాశం కనిపిస్తోంది.

జిల్లాలో ప్రస్తుతం ప్రతిరోజు 500 వరకు కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులలో కోవిడ్ పరీక్షలు జరుగుతున్నాయి. కోవిడ్ పరీక్షల సంఖ్యను ప్రతిరోజు రెట్టింపు చేసేందుకు వైద్యఆరోగ్య శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సమాచారం ప్రకారం ప్రస్తుతం జిల్లాలో కోవిడ్ యాక్టివ్ కేసుల సంఖ్య 23కు పెరిగింది. అయితే చాలా మంది ప్రైవేటులో పరీక్షలు చేసుకోవడంతో వాస్తవ కోవిడ్ పాజిటివ్ కేసులు తెలియడం లేదు. కోవిడ్ పాజిటివ్ వచ్చిన వారు ప్రైవేటుగానే వైద్య తీసుకుంటూ ఐసోలేషన్‌లో ఉంటున్నారు. జిల్లాలో ప్రతిరోజు కోవిడ్ పాజిటివ్ కేసులు వెలుగులోకి వస్తుండడంతో అధికారులు కట్టడి చర్యలను ముమ్మరం చేశారు.

# నిజామాబాద్ ఫ్యామిలీ సూసైడ్ కేసు విచారణ వేగవంతం

విజయవాడ, జనవరి 10:: ఉభయ తెలుగా రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన నిజామాబాద్ ఫ్యామిలీ పప్పుల సురేశ్ కుటుంబం సూసైడ్ కేసు విచారణను పోలీసులు వేగవంతం చేశారు. వేధింపులకు పాల్పడిన వడ్డీ వ్యాపారులు నలుగురిపై 306 సెక్షన్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. గణేష్, వినీత, చంద్రశేఖర్, జ్ఞానేశ్వర్ పై 306 సెక్షన్ కింద ఎఫ్ఐఆర్ దాఖలయింది. ఈ నలుగురు పప్పుల సురేష్ కుటుంబాన్ని ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించారని సెల్ఫీ వీడియోలు, సూసైడ్ నోట్ ఆధారంగా కేసు నమోదు చేశారు. నిందితుల కోసం నిజామాబాద్‌కి బెజవాడ పోలీసు బృందం వెళ్లింది. నిజామాబాద్, నిర్మల్ నుంచి ఇప్పటికే నిందితులు పరారైనట్టు సమాచారం. స్థానిక పోలీసులతో కలిసి నిందితుల కోసం బెజవాడ పోలీసులు గాలిస్తున్నారు.

శనివారం సురేశ్ భార్య శ్రీలత, చిన్నకుమారుడు ఆశిష్ సత్రంలో అధిక మోతాదులో ఇన్సూలిన్ తీసుకుని, సురేశ్ అతని పెద్ద కుమారుడు అఖిల్ కృష్ణా నదిలోకి దూకి ఆత్మహత్య చేసకున్న విషయం తెలిసిందే. సురేశ్ రాసిన సూసైడ్ నోట్, బావమరిదికి పంపిన సెల్ఫీ వీడియో, మిత్రులకు పంపిన వాయిస్ మెసేజ్‌ల ఆధారంగా.. ఫైనాన్సర్ల వేధింపులు భరించలేకే ఆ కుటుంబం ఆత్మహత్యకు ప్రధాన కారణాలని ప్రాథమికంగా నిర్ధారించారు.

# తెలంగాణ రైతన్నకు వెన్నెముక కేసీఆర్.. ఎమ్మెల్యే కోరుకంటి



పెద్దపలి, జనవరి 10 తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చిన కర్షక హితుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం రైతు బంధు వారోత్సవాల్లో భాగంగా అంతర్గాం మండల కేంద్రంలో 100 ట్రాక్టర్ల బారీ ర్యాలీ చెపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ? రైతులకు పెట్టుబడి సాయం, సకాలంలో ఎరువుల పంపిణీ 24 ఉచిత కరెంట్ అందించి తెలంగాణ వ్యవసాయాన్ని పండగగా మార్చిన దేవుడు కేసీఆర్ అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అమలుపరుస్తున్న రైతు సంక్షేమ పథకాలని దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతు బంధు రైతు భీమా పథకం ప్రవేశపెట్టి రైతుకు వెన్నుముకగా సి.ఎం కేసీఆర్ నిలుస్తున్నారాన్నారు. రైతులను రాజుగా చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని, తెలంగాణ అన్నదాతకు ఆపద్బాంధవుడిగా ముఖ్యమంత్రి కెసిఆర్ నిలిచారని అన్నారు. రైతు బంధు సంబురాలు గత వారం రోజులుగా గ్రామాల్లో పండగలగా జరుపుకుంటున్నరన్నారు.

# ఉస్మానియా హాస్పటల్ లో కరోనా కలకలం .. 11 మంది హౌస్ సర్జన్‌లకు కరోనా పాజిటివ్

న్యూఢిల్లీ, జనవరి 10:దేశ వ్యాప్తంగా కరోనా ఉదృతి కొనసాగుతుంది. కాస్త తగ్గుముఖం పట్టిందని అనుకునేలోపే మళ్లీ తన పంజా విసురుతుంది. కరోనా తో పాటు ఓమిక్రాన్ కేసులు భారీగా పెరుగుతుండడం తో అన్ని రాష్ట్రాలు వణికిపోతున్నాయి. ఇప్పటికే పలు రాష్ట్ర ప్రభుత్వాలు వీకెండ్ లాక్ డౌన్ , రాత్రి కర్ఫ్యూ వంటి కరోనా ఆంక్షలు విధిస్తున్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం విషయానికి వస్తే న్యూ ఇయర్ వేడుకల తర్వాత భారీగా కేసులు పెరుగుతున్నాయి. కేవలం సామాన్య ప్రజలే కాదు సినీ , రాజకీయ ప్రముఖులతో పాటు డాక్టర్స్ సైతం కరోనా బారిన పడుతున్నారు. తాజాగా ఉస్మానియా హాస్పటల్ లో 11 మంది హౌస్ సర్జన్‌లకు కరోనా పాజిటివ్ తేలింది. దీంతో డాక్టర్స్ బృందం టెన్షన్ పడుతున్నారు.

# పీఎం క్షేమం కోరుతూ ఈటెల రాజేందర్ హోమం



శామీర్ పేట, జనవరి 10:: తుంకుంట మున్సిపల్ లోని దేవరయంజాల్ రామాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ క్షేమంగా ఉండాలని కోరుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ స్థానిక బీజేపీ నాయకులతో కలిసి సోమవారం శ్రీ మృత్యాంజయ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎం.అశోక్, శామీర్ పేట మండల్ బీజేపీ అధ్యక్షుడు కైరా యాదగిరి, తుంకుంట మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, బోయిని శివ, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల రెండో ఘాట్ రోడ్డులో రాకపోకలు ప్రారంభం

అమరావతి, జనవరి 10: వైకుంఠ ఏకాదశి సందర్భంగా అలిపిరి నుంచి తిరుమలకు వెళ్లే రెండో ఘాట్ రోడ్డును అందుబాటులోకి తేనుంది. ఘాట్ రోడ్ మరమ్మతు పనులను పరిశీలించిన టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బా రెడ్డి వైకుంఠ ఏకాదశి సందర్భంగా జనవరి 11 రాత్రి నుంచి భక్తులకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. జనవరి 9న ఘాట్‌రోడ్‌లో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించిన ఆయన ఈ విషయం వెల్లడించారు. జనవరి 11 రాత్రికల్లా ఘాట్ రోడ్డును భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

కాగా, గత నెలలో కురిసిన భారీ వర్షాలతో ఘాట్ రోడ్డు వద్ద కొండచరియలు విరిగిపడిన సంగతి తెలిసిందే. పెద్ద బండరాళ్లు పడడంతో రెండో ఘాట్ రోడ్డులోని చివరి మలుపు వద్ద రహదారి భారీగా కోతకు గురైంది. దీంతో రెండో ఘాట్ రోడ్డులో వాహనాల రాకపోకలను టీటీడీ అధికారులు నిలివేశారు. ధ్వంసమైన ఘాట్ రోడ్డు మరమ్మతులు శరవేగంగా పూర్తి చేశారు. రేపటి నుంచి రెండో ఘాట్ రోడ్డు మీద నుంచి వాహనాల రాకపోకలను అనుమతిస్తున్నారు.

# ప్రేమికుల ఆత్మహత్య

యాదాద్రి, జనవరి 10:: ప్రేమికులు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషాధ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని యాదాద్రిలో ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఈరోజు సాయంత్రం చోటుచేసుకుంది. జిల్లాలోని రాజాపేట మండలం బూర్గుపల్లి గ్రామానికి చెందిన ప్రేమికులు మాడిశెట్టి అఖిల (18), కోటోజు సాయితేజ (19) లు గత కొంతకాలంగా ప్రేమించుకున్నట్లు సమాచారం. అయితే వారిరువురు ప్రేమించుకొని ఎందుకు ఆత్మహత్యకు పాల్పడ్డారనే విషయం తెలియాల్సి ఉంది. వీరి ఆత్మహత్యపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ ను ప్రారంభించిన మంత్రి కొప్పుల



జగిత్యాల, జనవరి 10: జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా జడ్పీ ఛైర్మన్ దావ వసంత సురేష్, జిల్లా కలెక్టర్ జి.రవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ బోగ శ్రావణి ప్రవీణ్ , మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, తెరాస పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

హైదరాబాద్, జనవరి 10: ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్లో పిడుగులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. సిద్ధిపేట, సంగారెడ్డి, మెదక్, రాజన్న సిరిసిల్ల, జనగాం కరీంనగర్, యాదాద్రి జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. దీంతో నగరంలో జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తమయ్యారు.

# వడ్డీ వ్యాపారులకు అండగా ఎంపీ అరవింద్: మధుయాష్కీ

హైదరాబాద్, జనవరి 10: పాల్వంచలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రామకృష్ణ ఘటన మరువక ముందే నిజామాబాద్కు చెందిన సురేష్ కుటుంబం అప్పులతో విజయవాడలో ఆత్మహత్య చేసుకుందని కాంగ్రెస్ నాయకుడు మధుయాష్కీ అన్నారు. దీనికి కారణం ఆ నలుగురు వడ్డి వ్యాపారులేనని ఆయన పేర్కొన్నారు. వడ్డి వ్యాపారులకు బీజేపీ ఎంపీ అరవింద్, టీఆర్ఎస్ నేత అండదండలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న ఉపాధ్యాయురాలు కుటుంబాన్ని పరామర్శించకుండా కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు. కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయంగా పాతరపెడితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఉద్యోగ సంఘాలు కేసీఆర్ ఎంగిలి మెతుకులకు ఆశ పడవద్దని ఆయన హితవు పలికారు. 317 జీవోను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# 25వ జాతీయ యువజనోత్సవాన్ని జనవరి 12న ప్రారంభించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 10:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 25వ జాతీయ యువజనోత్సవాన్ని 2022వ సంవత్సరం జనవరి 12వ తేదీన పుదుచ్చేరీ లో ఉదయం 11 గంటల కు వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రారంభించనున్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భం లో ఆ దినాన్ని జాతీయ యువజన దినం గా పాటించడం జరుగుతోంది.

భారతదేశం లో యువతీ యువకుల మనస్సు కు దిశ ను ఇవ్వడం, వారి ని దేశ నిర్మాణం కోసం ఒక శక్తి వలె ఏకం చేయడం ఈ ఉత్సవం ఉద్దేశం గా ఉంది. ఇది సామాజిక సమన్వయాని కి, బౌద్ధిక, సాంస్కృతిక ఏకత తాలూకు అన్నిటికంటే పెద్దవైన ప్రయాసల లో ఒకటి గా ఉంది. దీని లక్ష్యం ఏమిటి అంటే భారతదేశం లోని వివిధత నిండిన సంస్కృతుల ను ఒక చోటు కు చేర్చాలి, వాటి ని 'ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్' తాలూకు ఐక్యత సూత్రం గా కూర్చాలి అనేదే.

ఈ సంవత్సరం లో కోవిడ్ తాలూకు వర్తమాన పరిస్థితులను దృష్టి లో పెట్టుకొని ఈ ఉత్సవాన్ని 2022 జనవరి 12వ, 13వ తేదీల లో వర్చువల్ మాధ్యమం ద్వారా నిర్వహించడం జరుగుతుంది. ప్రారంభ కార్యక్రమం అనంతరం జాతీయ యువజన శిఖర సమ్మేళనం జరుగుతుంది. ఆ శిఖర సమ్మేళనం లో నాలుగు విశేష ఇతివృత్తాల పైన బృంద చర్చాగోష్ఠి ఉంటుంది. యువత నాయకత్వం లో అభివృద్ధి , సరికొత్త అంశాలను, సవాళ్ళ ను పరిష్కరించడం కోసం యువజనుల ను ప్రేరితుల ను చేయడానికి సంబంధించినే ప్రయాసల క్రమం లో పర్యావరణం, జలవాయు సంబంధి అంశాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్ డి జి స్) పై ఆధారపడ్డ వృద్ధి; సాంకేతిక విజ్ఞానం, నవ పారిశ్రామికత్వం, ఇంకా నూతన ఆవిష్కరణలు, స్వదేశీ మరియు ప్రాచీన జ్ఞానం, దేశ చరిత్ర, దేశ నిర్మాణం, స్థానీయ మరియు ప్రాంతీయ వాణిజ్య సంస్థల ను ప్రోత్సహించడం వంటివాటిని చేర్చడం జరిగింది. ఈ ఉత్సవం లో పాలుపంచుకొనే వారి కి పుదుచ్చేరీ, ఆరోవిలే, సాంకేతిక విజ్ఞా?నం ద్వారా పట్టణాల లో జీవనాన్ని ఉన్నతీకరించడం, స్వదేశీ ఆటలు ఇంకా జానపద నృత్యాలు వగైరా విషయాల పై ముందు గా రికార్డు చేసిన వీడియో కేప్స్యూల్ ను చూపించడం జరుగుతుంది. ఒలింపిక్ క్రీడోత్సవాల లో భాగం పంచుకొన్న క్రీడాకారుల తో, పారాలింపిక్స్ లో పాల్గొన్న క్రీడాకారుల తో బహిరంగ చర్చ కార్యక్రమాలు కూడా ఉంటాయి. ఆ తరువాత సాయంకాలం లో ప్రత్యక్ష కళా ప్రదర్శన ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఉదయం పూట వర్చువల్ పద్ధతి లో యోగ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుంది.

ప్రధాన మంత్రి "మేరే సప్ నోంకా భారత్" (నా కలల భారతదేశం), ఇంకా "అనుసంగ్ హీరోజ్ ఆఫ్ ఇండియన్ మూవ్ మెంట్" (భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం లో వెలుగు లోకి రానటువంటి మహానాయకులు) అంశాల పై ఎంపికైన కొన్ని వ్యాసాల ను ఆవిష్కరిస్తారు. ఈ వ్యాసాల ను లక్ష కు పైగా యువతీ యువకులు ఈ రెండు విషయాల మీద వ్యాసాలను రాసి పంపించగా, వాటి లోనుంచి కొన్నిటిని ఎంపిక చేయడమైంది.

ప్రధాన మంత్రి సూక్ష్మ, లఘు, మధ్యమ వాణిజ్య సంస్థ ల (ఎమ్ఎస్ఎమ్ఇ) మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో ఒక టెక్నాలజీ సెంటర్ ను కూడా ప్రారంభిస్తారు. దీనిని సుమారు 122 కోట్ల రూపాయల పెట్టుబడి తో పుదుచ్చేరీ లో స్థాపించడమైంది. ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ ఎండ్ మేన్యుఫాక్చరింగ్ (ఇఎస్ డిఎమ్) రంగం పై ప్రత్యేక దృష్టి ని సారిస్తూ ఉండే ఈ టెక్నాలజీ సెంటర్ లో అత్యంత ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని జత పరచడం జరుగుతుంది. ఈ సెంటర్ యువజనులను నిపుణులు గా తీర్చిదిద్దడం లో తోడ్పాటు ను అందిస్తుంది. అంతే కాక ప్రతి సంవత్సరం లో దాదాపు గా 6400 మంది శిక్షణార్థుల కు శిక్షణ ను అందించగల సామర్థ్యం దీనికి ఉంటుంది.

పుదుచ్చేరీ ప్రభుత్వం ఇంచుమించు 23 కోట్ల రూపాయల ఖర్చు తో నిర్మించిన పెరున్ థలైవర్ కామరాజర్ మణిమండపమ్ ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. ఇది ఓపన్ ఎయర్ థియేటర్ హంగు కలిగి ఉన్న ఒక సభాభవనం. దీని ని ప్రధానం గా విద్య సంబంధి ప్రయోజనాల కోసం వినియోగించడం జరుగుతుంది. దీని లో 1000 మంది కి పైగా కూర్చునేందుకు అవకాశం ఉంది.

# ఈనెల 12న తమిళనాడులో 11 నూతన వైద్య కళాశాలలను మరియు సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ ప్రారంభించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 10:కొత్త గా వైద్య కళాశాల ను దాదాపు గా 4,000 కోట్ల రూపాయల అంచనా ఖర్చు తో ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈ మొత్తం లో సుమారు గా 2145 కోట్ల రూపాయల ను కేంద్ర ప్రభుత్వం, మిగిలిన సొమ్ము ను తమిళ నాడు ప్రభుత్వం అందించాయి. కొత్త వైద్య కళాశాల లు ఏర్పాటు అవుతున్న జిల్లాల లో విరుధునగర్, నమక్కల్, నీలగిరీ, తిరుపుర్, తిరువళ్ళూర్, నాగపట్టినమ్, దిండిగల్, కల్లాకురిచీ, అరియాలూర్, రామనాథపురం, ఇంకా కృష్ణగిరి జిల్లా లు ఉన్నాయి. ఈ వైద్య కళాశాల లను దేశం లో అన్ని ప్రాంతాల లో తక్కువ ఖర్చు తో వైద్య విద్య బోధన ను ప్రోత్సహించాలన్న మరియు ఆరోగ్య సంబంధి మౌలిక సదుపాయాల కల్పన ను మెరుగు పరచాలన్న ప్రధాన మంత్రి నిరంతర ప్రయాస కు అనుగుణం గా నెలకొల్పడం జరుగుతున్నది. 'ఇప్పటికే ఉన్న జిల్లా ఆసుపత్రి/రెఫరల్ ఆసుపత్రి లకు జతపడ్డ కొత్త వైద్య కళాశాల లను స్థాపించడం' అనే కేంద్ర ప్రాయోజిత పథకం లో భాగం గా మొత్తం 1450 సీట్లు ఉండే కొత్త మెడికల్ కాలేజీల ను ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈ పథకం లో ప్రభుత్వ వైద్య కళాశాల గాని, లేదా ప్రైవేటు వైద్య కళాశాల గాని లేనిటువంటి జిల్లాల లో వైద్య కళాశాల లను ఏర్పాటు చేస్తారు.

భారతదేశం యొక్క వారసత్వాన్ని పరిరక్షించాలన్న, శాస్త్రీయ భాషల ను ప్రోత్సహించాలన్న ప్రధాన మంత్రి దార్శనికత కు అనుగుణం గా చెన్నై లో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ (సిఐసిటి) యొక్క కొత్త కేంపస్ ను స్థాపించడం జరుగుతున్నది. కొత్త కేంపస్ ను 24 కోట్ల రూపాయల ఖర్చు తో నిర్మించడమైంది. దీనికి కేంద్ర ప్రభుత్వమే పూర్తి స్థాయి లో ఆర్థిక సహాయం చేసింది. ఇంతవరకు ఒక కిరాయి భవనం లో కార్యకలాపాలను నిర్వహిస్తూ వచ్చిన సిఐసిటి ఇప్పుడు మూడు అంతస్తులతో కూడిన ఒక నూతన కేంపస్ నుంచి పని చేస్తుంది. కొత్త కేంపస్ లో విశాలమైనటువంటి ఒక పుస్తకాలయం, ఒక ఇ-లైబ్రెరీ, చర్చా సభ కోసం పెద్ద పెద్ద గదుల తో పాటు ఒక మల్టీ మీడియా హాల్ ఉన్నాయి.కేంద్ర విద్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో గల స్వయం ప్రతిపత్తి సంస్థ అయినటువంటి సిఐసిటి తమిళ భాష తాలూకు ప్రాచీనత ను మరియు విశిష్టత ను ప్రతిష్ఠింపచేయడం కోసం పరిశోధన కార్యకలాపాల మాధ్యమం ద్వారా శాస్త్రీయ తమిళ భాష వ్యాప్తి లో తోడ్పాటు ను అందిస్తున్నది. సంస్థ కు చెందిన గ్రంథాలయం లో 45,000కు పైగా ప్రాచీన తమిళ పుస్తకాల సమృద్ధ సంగ్రహం ఉన్నది. శాస్త్రీయ తమిళాన్ని ప్రోత్సహించడం, శాస్త్రీయ తమిళ విద్యార్థుల కు అండదండల ను అందించడం కోసం ఈ సంస్థ చర్చా సభల, శిక్షణ కార్యక్రమాల నిర్వహించడం, ఫెలోశిప్ ప్రదానం చేయడం వంటి విద్య సంబంధి కార్యకలాపాల ను నిర్వహిస్తున్నది. 'తిరుక్కురళ్' ను వివిధ భారతదేశ భాషల తో పాటు 100 విదేశీ భాషల లోకి అనువాదం చేసి, ఆ గ్రంథాన్ని ప్రచురించడం అనేవి ఈ సంస్థ ధ్యేయం గా ఉంది. ప్రపంచ వ్యాప్తం గా శాస్త్రీయ తమిళ భాష వ్యాప్తి దిశ లో పాటుపడాలన్న ఈ సంస్థ ఆశయం నెరవేరేందుకు కొత్త కేంపస్ ఒక ప్రభావవంతమైనటువంటి కార్యశీల వాతావరణాన్ని ప్రసాదించనుంది.

# సంక్రాంతికి 4వేల ప్రత్యేక బస్సులు: ఎండీ సజ్జనాం

హైదరాబాద్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సొంత గ్రామాలకు వెళ్లే వారి కోసం నాలుగు వేల ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. సోమవారం ఏబీఎన్తో సజ్జనార్ మాట్లాడుతూ... సాధారణ చార్జీలు ఉండడంతో ప్రయాణికుల తాకిడి పెరిగిందన్నారు. రెండు రోజుల్లో 5 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని అన్నారు. బస్టాండ్ల ఆవరణలో ఉన్న హోటళ్లు, స్టాల్స్లో వస్తువులు, తినుబండారాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. బస్టాండ్లలో పార్కింగ్ చార్జీలు పెంచితే ఉపేక్షించమని సజ్జనార్ హెచ్చరించారు.

# 144 ఆక్సిజన్ ప్లాంట్లను జాతికి అంకితం చేస్తున్నాం: సీఎం జగన్

అమరావతి, జనవరి 10: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్గా రాష్ట్రంలోని 144 ఆక్సిజన్ ప్లాంట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. 144 ఆక్సిజన్ ప్లాంట్లను జాతికి అంకితం చేస్తున్నామని? తెలిపారు. 100 పడకలు ఉన్న ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ ప్లాంట్లపై 30 శాతం సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు.

## సొంతంగా ఆక్సిజన్ సరఫరా చేసేలా చర్యలు

ప్రతి ప్రభుత్వాస్పత్రిలో ఆక్సిజన్ సౌలభ్యం అందిస్తున్నామని సీఎం జగన్ చెప్పారు. ఒక్కో ప్లాంట్లో నిమిషానికి వెయ్యి లీటర్ల ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. అదేవిధంగా కోవిడ్ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సెకండ్ వేవ్లో ఆక్సిజన్ విమానాల్లో తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రస్తుతం మనమే సొంతంగా ఆక్సిజన్ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. కోవిడ్ పరిస్థితుల్లోనూ వ్యవసాయం, విద్య, వైద్య రంగాలను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు.

## విజయవాడలో జీనోమ్ సీక్వెన్సింగ్ ల్యాబ్

రూ. 20కోట్ల వ్యయంతో ఆక్సిజన్ క్రయోజెనిక్ ఐఎస్ఓ కంటైనర్లు కొనుగోలు చేశామని సీఎం జగన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 24,419 బెడ్లకు ఆక్సిజన్ పైప్లైన్ల సౌకర్యం కల్పించనున్నామని తెలిపారు. 74 లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ ట్యాంకులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 163 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పీడియాట్రిక్ కేర్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో 20 అత్యాధునిక ఆర్టీపీసీఆర్ వైరల్(వీఆర్డీఎల్) ల్యాబ్లు ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. విజయవాడలో జీనోమ్ సీక్వెన్సింగ్ ల్యాబ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# మానేరు వాగులో ఇద్దరి గల్లంతు

పెద్దపల్లి, జనవరి 10: జిల్లాలోని కాల్వశ్రీరాంపూర్ మండలం పోచంపల్లి గ్రామ శివారులోని మానేరు వాగు దాటుతుండగా తాత, మనవడు గల్లంతయ్యారు. మనవడు యశ్వంత్ మృతిదేహం లభ్యమైంది. తాత దేవేందర్ మృతిదేహం కోసం గజ ఈతగాళ్లు గాలిస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.


**IN THE COURT OF THE M.A.C.T-CUM-XXVII ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT SECUNDERABAD**

**M.V.O.P. NO.3 OF 2018**

Between:

**Mr. G. Vittal Singh and others**

.....Petitioners

**And**

**Mrs. P. Jayamma and Others**

..Respondents

To
Mr. Ginigala Raju
S/o. G. Mallesh, Age: 45 Years
Occ: Driver of Toofan bearing No.AP 29U 2843, H.No.13-6-815/B/5, Ambedkar Nagar, Langer House, Hyderabad.

...Respondents No.6

Whereas the above named Petitioner filed compensation petition against you and Shriram General Insurance Co. Ltd, for a sum of Rs.12,00,000/- for the accident caused by your vehicle Toofan bearing No.AP 29U 2843 on 09-07-2017 at Bomraspet ps Limites. The above case is posted to **18-01-2022.** You are hereby summon to appear either in person or through pleader with your defence if any at 10.30 A.M. on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and determined expate.

(BY ORDER OF THE Honble COURT)

**C. VENU GOPAL REDDY**
**S. VENKAT REDDY**
**A.POORNA CHANDRA RAO**
Advocates.
off: 2-4-120/18,
Swaroop Nagar
Uppal, Hyderabad
Ph: 9440431541








# చిత్రసీమకు మరో చేదు వార్త తెలిపిన జగన్ మోహన్ రెడ్డి

అమరావతి, జనవరి 10:టాలీవుడ్ ఇండస్ట్రీ కి మరో చేదు వార్త తెలిపాడు ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. ఇప్పటికే రాష్ట్రంలో జీవో 35 ని తీసుకొచ్చి టికెట్ ధరలను దారుణంగా పడేసాడు. ఈ ధరలకు థియేటర్స్ నడపలేమని కొంతమంది థియేటర్స్ యాజమాన్యాలు స్వచ్ఛందంగా తమ థియేటర్స్ ను మూతవేయగా.. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ , నిర్మాతలు , నటులు ప్రభుత్వ నిర్ణయం పై వ్యతిరేకిస్తున్నారు. ఈ తరుణంలో ఇప్పుడు కరోనా కారణంగా 50 శాతం ఆక్యుపెన్సీతో మాత్రమే థియేటర్లు నడపాలని ఆదేశాలు జారీ చేసారు.

ఇప్పటికే కరోనా కారణంగా పెద్ద సినిమాలు వాయిదా పడ్డాయి. సంక్రాంతి బరిలో బంగార్రాజు తప్ప మరో పెద్ద సినిమా లేకుండా అన్ని చిన్న సినిమాలే వస్తున్నాయి. ఇక ఇప్పుడు 50 శాతం ఆక్యుపెన్సీతో మాత్రమే థియేటర్లు నడపాలనే ఆదేశం తో చిత్రసీమ షాక్ లో పడింది. ఏపీలో ఈరోజు నుంచి నైట్ కర్ఫ్యూ అమలులోకి రానుంది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు నైట్ కర్ఫ్యూ అమలు కానుంది. అలాగే 50 శాతం ఆక్యుపెన్సీతో మాత్రమే థియేటర్లు నడువనున్నాయి. మాల్స్, దుకాణాల్లో, వ్యాపార సముదాయాల్లో కోవిడ్ ఆంక్షలు తప్పనిసరిగా పాటించాలని సిఎం జగన్ ఆదేశించారు.

కోవిడ్ నివారణా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలన్న సీఎం జగన్.. భౌతిక దూరం పాటించేలా, మాస్క్లు కచ్చితంగా ధరించేలా చూడాలన్నారు. బస్సు ప్రయాణికులు కూడా మాస్క్ ధరించేలా చూడాలన్న సీఎం.. బహిరంగ ప్రదేశాల్లో 200 మంది, ఇన్డోర్స్లో 100 మంది మించకుండా చూడాలని ఆదేశించారు. థియేటర్లలో సీటు మార్చి సీటుకు అనుమతించాలని ఆదేశించారు. దేవలయాలు, ప్రార్థనా మందిరాల్లో కూడా భౌతిక దూరం పాటించాలని.. మాస్క్ ధరించేలా చూడాలని పేర్కొన్నారు.

# మహంకాళి దేవాలయం వద్ద మొండెంలేని మనిషి తల

నల్లగొండ, జనవరి 10: నల్లగొండ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. చింతపల్లి మండలం గొల్లపల్లిలో దుండగులు... గుర్తుతెలియని వ్యక్తిని హత్యచేశారు. ఆ తర్వాత.. తలను, మొండెంను వేరు చేసి విరాట్నగర్లోని మహంకాళి ఆలయం వద్ద పడేశారు. దేవాలయం వద్ద తలను చూసిన భక్తులు ఒక్కసారిగా షాక్కు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆలయం చుట్టుపక్కల సీసీ కెమెరాలు లేకపోవడంతో పోలీసులకు దర్యాప్తునకు ఆటంకంగా మారింది. పోలీసులు ఇప్పటికే ప్రత్యేక బృందాలను, డాగ్స్క్వాడ్లను రంగంలోకి దింపారు. హత్యకు ఏదైన వివాహేతర సంబంధం ఉందా?.. నరబలి కారణమా? అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

# పిల్లలకు బోర్ కొట్టిస్తున్న సంక్రాంతి సెలవులు

హైదరాబాద్, జనవరి 10: 'సెల్ ఫోన్తో ఆడుకోవడం లేదా డల్గా పడుకోవడం'.. ప్రస్తుత సంక్రాంతి సెలవుల్లో పిల్లలు చేసేది ఇదే అంటున్నారు చాలామంది తల్లిదండ్రులు. కరోనా పుణ్యమాని ఉత్సాహంగా ఊరెళ్లే పరిస్థితి లేదు. ఆనందంగా అయిన వాళ్లను రమ్మనే అవకాశం లేదు. కనీసం పక్కింటి పిల్లలతో ఆడుకుందామన్నా ఆందోళన.. వెరసి సంక్రాంతి సెలవులు విద్యార్థులకు బోర్ కొట్టిస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అర్ధరాత్రి వరకు సెల్ పట్టుకుని, అదే పనిగా ఆన్లైన్ గేమ్స్ ఆడుతుంటే మౌనంగా చూడటం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు వాపోయారు. సరే అని కట్టడి చేస్తే ఏదో కోల్పోయినట్టుగా ఉండిపోతున్నారని చెప్పారు. కరోనా వ్యాప్తి తీవ్రమవుతున్న నేపథ్యంలో విద్యార్థులు కనీసం పక్కింటి పిల్లలతో ఆడుకోవడానికి కూడా సంశయించాల్సి వస్తోంది. కరోనా పరిస్థితుల్లో వచ్చిన సంక్రాంతి సెలవుల్లో స్కూల్ పిల్లల దిన చర్యను 'సాక్షి'క్షేత్రస్థాయిలో తెలుసుకునే ప్రయత్నం చేసింది. కొన్ని ప్రాంతాల్లోని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను పలకరించింది.

## ఇంట్లో బందీగా పిల్లలు

'ఇది వరకు సంక్రాంతి సెలవులొస్తే చాలు పిల్లాడిని పట్టుకోవడం కష్టంగా ఉండేది. పొద్దున లేస్తే గాలి పటాల గోలే. ఇప్పుడు ఇల్లు కదలడం లేదు. బయట కూడా అంతా సందడిగా ఉండేది. ఇప్పుడా వాతావరణం లేదు..' అని వరంగల్ పట్టణానికి చెందిన లలిత చెప్పారు. కరోనా భయంతో పిల్లల్ని ఇల్లు కదలనివ్వడం లేదు. ఇంటికి వేరే పిల్లల్నీ రానివ్వడం లేదు. పక్క పక్క ఇళ్లవాళ్లయితే కాస్త సర్దుకుపోతున్నారు. అదీకూడా వాళ్లింటికి కొత్తవాళ్ళు ఎవరూ రాకపోతేనే. నిజానికి సంక్రాంతి పండగొస్తే పోస్టాఫీసు కాలనీ మొత్తం హడావిడిగా ఉంటుందని, ఎక్కడెక్కడి నుంచో గాలి పటాలు ఎగరెయ్యడానికి, ఆటల పోటీల్లో పాల్గొనడానికి వస్తుంటారని హన్మకొండ పోస్టాఫీసు కాలనీకి చెందని రవి తెలిపారు. ఇప్పుడు అవేవీ కన్పించడం లేదని అన్నారు. పక్క వీధిలోని ఫ్రెండ్ ఇంటికి తన కొడుకు వస్తానంటే, అతని తల్లిదండ్రులు 'రోజులు బాగోలేవు కదా'అని సున్నితంగా వద్దని చెప్పారని వెల్లడించారు. రెండేళ్ళ క్రితం చూసిన ముగ్గుల పోటీలు, కబడ్డీ ఆటలు, కుస్తీ పోటీలు ఏవీ పిల్లలు ఎంజాయ్ చేసే పరిస్థితి కన్పించడం లేదని అన్నారు.

## అమ్మమ్మ ఇంటికెళ్ళినా అదే సీన్...

'నేనొచ్చానని అమ్మమ్మ ఎన్నో పిండి వంటలు చేసింది. కొత్త దుస్తులూ కొన్నది. కానీ ఇల్లు మాత్రం దాటనివ్వడం లేదు..'అని కరీంనగర్ జిల్లా కమాన్పూర్లో అమ్మమ్మ ఇంటికొచ్చిన 9వ తరగతి విద్యార్థి రామకృష్ణ అసంతృప్తి వ్యక్తం చేశాడు. నిజానికి ఆ ఊళ్ళో వారం రోజులుగా పరిస్థితి బాగాలేదు. జ్వరం, జలుబు, దగ్గుతో బాధపడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. కొన్నిచోట్ల మనవళ్లు, మనవరాళ్లు ఊరికి వస్తామన్నా వద్దన్న ఘటనలున్నాయి. ఖమ్మం పట్టణంలో ఉంటున్న చంద్రం దంపతులు.. తమ ఇంటికి హైదరాబాద్ నుంచి మనవడు, మనమరాలు సంక్రాంతికి వస్తామన్నా.. వద్దన్నారు. 'రోజులు బాగోలేవు. ఇక్కడ వాళ్ళకు ఏవైనా వచ్చినా వాళ్ళనే అంటారు. వాళ్ళకు ఏమైనా అయినా మాటొస్తుంది'అని చంద్రం వ్యాఖ్యానించారు.

## కొత్త గేమ్స్ కోసం వేట

లాక్డౌన్లో విద్యార్థులు ఆడే గేమ్స్పై సూపర్ స్కూల్స్ అనే సంస్థ ఓ సర్వే చేపట్టింది. ఆన్లైన్ గేమ్స్ విషయంలోనూ పిల్లల్లో ఒకింత అసంతృప్తి వ్యక్తమవుతోందని ఆ సంస్థ సీఈవో భానూ ప్రసాద్ తెలిపారు. పబ్జీ, క్యాండీ క్రష్, యాంగ్రీ బర్డ్, సబ్వే సర్ఫర్స్, టెంపుల్ రన్ వంటి ఆటలు వాళ్ళకు పెద్దగా కిక్కెకించడం లేదు. దీంతో కొత్త కొత్త గేమ్స్ ఏమొచ్చాయా అనే దిశగా నెట్లో వెతుకుతున్నారు. కరోనా కారణంగా బయటకెళ్ళే అవకాశం లేకపోవడంతో 24 గంటలూ సెల్ఫోన్ గేమ్స్పై ఆధారపడుతున్నారని సర్వేల్లో తేలింది. సంక్రాంతి సెలవుల్లోనూ ఇదే కన్పిస్తోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇక్కడే జాగ్రత్తగా ఉండాలని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. గేమ్స్ మోజులో నెట్ లింక్స్ తెలియకుండా క్లిక్ చేస్తే తలిదండ్రుల బ్యాంకు సమాచారం తెలుసుకుని, సైబర్ నేరగాళ్ళు దాడి చేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## పిల్లల మానసిక స్థితిపై ప్రభావం

కరోనా కాలంలో పిల్లలకు ఆన్లైన్ విద్య కోసం తల్లిదండ్రులే ఫోన్లు కొనిచ్చారు. ఇప్పుడు వాళ్ళ జీవితంలో అది అంతర్భాగమైంది. సెలవులొస్తే చాలు ఫిజికల్ గేమ్స్ గురించి వాళ్ళు అసలు పట్టించుకోవడం లేదు. ఇప్పుడు కరోనా ఉధృతి దీనికి మరింత అవకాశం ఇచ్చింది. ఎంతసేపూ మొబైల్ పట్టుకుని కాలం గడిపేస్తున్నారు. ఇది విద్యార్థి మానసిక స్థితిలో మార్పు తెస్తుంది. తల్లిదండ్రులు ఈ విషయంలో జాగ్రత్త వహించాలి


Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.